# శాంతి

# SANTI

విశ్వమానవ సౌభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

October / అక్టోబరు - 2025

ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్ తన్మయోభవేత్



**పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ మహారాజ్**

జననం : 1895 మరణం : 1982

## లోకశాంతి ప్రార్థన

(వ్యక్తి శాంతికి - విశ్వశాంతికి)

పూజనీయమైన ఓ దివ్య స్వరూపా!
మా లోపలను వెలుపలను మీదను క్రిందను అంతటను
నిండియున్న ఓ సర్వాంతర్యామి! మా లోపల ప్రత్యణువు
నందును ఇమిడి యుండి మా నేత్రములకు నేత్రము,
కర్ణములకు కర్ణము, హృదయములకు హృదయము,
మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము,
ఆత్మలకు ఆత్మవై వెలుగొందు ఓ దేవా! ప్రేమైక మూర్తీ !
నిన్ను తెలుసుకొను భాగ్యము ఇప్పుడు ఇచ్చటనే మాకు ప్రసాదింపుము.
ఓ తేజోమయమూర్తీ! తూర్పు పడమరల
ఉత్తర దక్షిణముల, ఈ విశ్వము నందంతటను అందరును
నీ దివ్య తేజస్సును గ్రహింతురు గాక!
ఓ సచ్చిదానంద స్వరూపా !
ప్రతి మానవ హృదయమునందును, నానాజాతి మధ్యమునను
శాంతి సామరస్యములను ప్రతిష్ఠింపజేయుము.
ఓ దేవా! ఇదియే మా మనః పూర్వకమైన ప్రార్థన.

లోకాస్సమస్తా స్సుఖినో భవంతు !

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఏకం సత్ విప్రా బహుధా వదంతి
ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.

– ఋగ్వేద సంహిత

# శాంతి
# SANTI

**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

VoL./ సంపుటి : **101** October / అక్టోబరు **–2025** No./ సంచిక : **10**

| వ.నెం. | విషయసూచిక | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన | 2 |
| 2. | ధ్యానము – ఛాందోగ్యోపనిషత్ | 2 |
| 3. | శ్రీ ఓంకార్ ఆత్మకథ – అనువాదం : బొప్పన అరుణాదేవి | 4 |
| 4. | ఆనంద రామాయణం – పరిష్కర్త స్వామి సత్యాత్మానంద | 9 |
| 5. | ఏకజీవ వాదము – స్వామి బోధాత్మానంద | 13 |
| 6. | సర్వవేదాంత సిద్ధాంతసారసంగ్రహం భగవత్పాద శ్రీ ఆది శంకరాచార్య విరచితం టీకా–స్వామి బోధాత్మానంద సరస్వతి | 16 |
| 7. | దక్షిణామూర్తి స్తోత్రము – మానసోల్లాసము | 20 |
| 8. | శ్రీ యమధర్మరాజు ప్రోక్త శివకేశవ స్తుతి–మల్లాది శ్రీహరిశాస్త్రి | 24 |
| 9. | కార్యక్రమములు | 26 |
| 10. | విరాళములు | 27 |

**ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులుకాని, సంపాదకులు కారు.**

**జీవిత సభ్యత్వం రూ. 1000/– లు సాలుసరి రూ. 100/–**



# ప్రార్థన

## శ్రీ శంకర భగవత్పాదులు అనుగ్రహించిన మంగళ శ్లోకములు

**శ్లో॥ ప్రజ్ఞానాంశుప్రతానైః స్థిరచరనికర వ్యాపిభిర్వ్యాప్య లోకాన్**
**భుక్త్వా భోగాన్ స్థవిష్ఠాన్ పునరపి ధిషణోద్భాసితాన్ కామజన్యాన్ ।**
**పీత్వా సర్వాన్ విశేషాన్ స్వపితి మధురభుఙ్మాయయా భోజయన్నః**
**మాయాసంఖ్యాతురీయం పరమమృతమజం బ్రహ్మ యత్తన్నతోఽస్మి ।**

**తా॥** ఏ (శ్రుతులయందు ప్రసిద్ధమైన) బ్రహ్మ (వాస్తవిక తత్త్వము, దేశాది పరిచ్ఛేదములు లేనిది) గలదో, దానిని నేను నమస్కరిస్తున్నాను. ఆ బ్రహ్మ ప్రజ్ఞానము (సకల ప్రాణులయందలి యెరుక), ఆ ప్రజ్ఞానము యొక్క కిరణముల (అంతః కరణములయందలి ప్రతిఫలనములు) విస్తారములే జీవులు. అట్టి కిరణముల విస్తారములతో ఆ బ్రహ్మ కదలనివి (చెట్టుచేమలు) మరియు కదిలేవి (పశుపక్ష్యాదులు) అగు దేహముల సమూహములను, తద్వారా శబ్దాది విషయములను, వ్యాపించి యున్నది. ఆ బ్రహ్మ (స్వప్నమునందు) కామనలనుండి పుట్టే వాసనారూపములైన (సూక్ష్మ) విషయములను కూడా భోగిస్తున్నది. ఈ విధముగా (జీవరూపమైన) ఆ బ్రహ్మ సకలములైన (స్థూలసూక్ష్మములైన) భిన్నభిన్నములైన విషయములను త్రావి (విలీనము చేసుకుని) ఆనందముననుభవిస్తున్నదై నిద్రిస్తున్నది. ఈ విధముగా ఆ బ్రహ్మ మాయచే (యథార్థము కాకున్ననూ) మనచే అవస్థలను (వాటి సుఖదుఃఖము లను) అనుభవింపజేస్తున్నది. బ్రహ్మ అజ్ఞానముచే కల్పితములైన ఆ మూడు అవస్థల యందు వ్యాపించియున్ననూ వాటికి అతీతమై లెక్క ప్రకారంగా నాల్గవది అవుతోంది. అట్టి బ్రహ్మ పుట్టుక చావులు లేనిది. ఆ బ్రహ్మను నేను నమస్కరిస్తున్నాను.

# ధ్యానము

## ఛాందోగ్యోపనిషత్

చాతుర్మాస్యము సందర్భముగా శాంతి ఆశ్రమములో ప్రవచనములు– సత్ నేను అనేకం కావాలనే ఆలోచన చేసింది. దాని నుండి అగ్ని ఉత్పత్తి అయినది. అగ్ని నేను అనేకం అవ్వాలి అని ఆలోచన చేసింది. దాని నుండి జలం ఉత్పత్తి అయినది. జలం నేను అనేకం కావాలని ఆలోచన చేసింది, దాని నుండి జలం ఉత్పత్తి అయినది. జలం నేను అనేకం కావాలని ఆలోచన చేసింది. దాని నుండి పృథివి ఉత్పత్తి అయినది.

**పూర్వపక్షము:** సత్ ఆలోచన చేసింది అంటే సత్ చైతన్యం కాబట్టి ఆలోచన చేసే సామర్థ్యం ఉంటుంది అని అర్థం చేసుకోవచ్చును కానీ జడమైన అగ్ని ఎలా ఆలోచన చేయగలదు.

**సిద్ధాంతము:** అగ్ని ఆలోచన చేసింది అనగా సత్ అనేది అగ్నిని ఉపాధిగా చేసుకొని ఆలోచన చేసింది. అనగా ఆలోచన చేసింది సత్ మాత్రమే కానీ ఉపాధిని దృష్ట్యా అగ్ని ఆలోచన చేసింది అని చెబుతున్నారు. ఈ రకంగా మహా భూతముల ఉత్పత్తి అనేది జరిగింది.

అగ్ని, జలము, పృథివిని సృష్టించి సత్ వాటిలోకి ప్రవేశించింది "తత్ సృష్ట్వా తదేవానుప్రాశిత్" ఈ మహాభూతములు జడమైనవి వాటంతట అవిగా దేనినీ సృష్టించ లేవు కనుక సత్ వాటిలోకి ప్రవేశించి వివిధ రకాల ఉత్పత్తిని చేస్తుంది. ప్రవేశము చేస్తుంది అనగా సత్‌వేరు సృష్టి వేరు అని అర్థం చేసుకోకూడదు. సత్తు యే సృష్టి.

సత్ సర్వజ్ఞుడు, దేహమనేది అనేక వందల వేల అనర్థాలకు ఆశ్రయము అని తెలిసి బుద్ధిపూర్వకముగా దుఃఖమును అనుభవించడానికి స్వతంత్రముగా సంకల్పము చేస్తాడా? అనగా సత్ ప్రవేశము చేయలేదు, ప్రతిబింబం ప్రవేశం చేసింది. ఉదా: నేను అద్దము ముందు నిలబడి ఉన్నాను. ఆ అద్దములో నేనున్నాను, నేను అద్దము లోనికి ప్రవేశించానా? లేదు నా యొక్క ప్రతిబింబం ప్రవేశించింది. అదే విధంగా సత్ ప్రవేశం చేయలేదు, జీవుడి రూపములో ప్రతిబింబం ప్రవేశం చేసింది. అనగా సత్‌యొక్క అభాసమే ఈ జీవుడు లేదా ప్రతిబింబం. అద్దము యందు ఎన్ని దోషాలు ఉన్నా అవన్నిటికీ ప్రతిబింబం ప్రభావితం చెందుతుంది కానీ బింబం ప్రభావితం చేద్దాం లేదు. అదే విధంగా సుఖ దుఃఖాలకు సత్ ప్రభావితం చెందదం లేదు.

జీవుడి రూపములో ఉన్నది సత్ యొక్క ప్రతిబింబం కనుక ప్రతిబింబం సత్యం కాదు, మిథ్యా, జీవుడు కూడా మిథ్యా వాస్తవానికి ఉన్నది సత్ మాత్రమే. నేను జీవుడిని అని సుఖ దుఃఖాలను అనుభవిస్తున్నాను అని నేను ఏదైతే భావిస్తున్నానో వాస్తవానికి ఆ జీవుడే లేదు. ఆ జీవుడు మిథ్యా. ఉన్నది సత్ మాత్రమే ఆ సత్‌ని నేనే అయి ఉన్నాను అని ఈ రకముగా ధ్యానము చేయవలెను.

అహంకారముగా నేను ఎప్పటికి ఆనందంగా ఉండలేను. ఆత్మగా నేను ఎప్పటికీ ఆనందస్వరూపమే. **–స్వామి బోధాత్మానంద**



# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

**మూలం : స్వామిఓంకార్** **అనువాదం : బొప్పన అరుణాదేవి**

(గత సంచిక తరువాయి) **అధ్యాయం - 64**

## నా పూజ, నా భగవంతుని ఆరాధన

ఏ విధంగా అయితే వ్యక్తిగత శాంతి ప్రపంచ శాంతికి దారితీస్తుందో అదేవిధంగా వ్యక్తిగత పూజ, ఆరాధన కూడా విశ్వారాధనకి దారితీస్తుంది. మానవుడు ఎంతగా భౌతిక ప్రపంచం నుండి విడివడి, అంతర్ముఖస్థితికి చేరిపోయినా, అతను అన్నింటికి దూరంగా, విశ్వారాధనకి కూడా దూరమయిపోడు. అలలు సముద్రాన్ని ఎన్నటికి వదిలిపెట్టవు. వ్యక్తిగత ఆరాధనలో అహంకారము విలక్షణమయిన స్థానాన్ని ఆక్రమించి ఉంటుంది. విశ్వారాధనలో అహంభావన 'నేను' అనే భావన పూర్తిగా నశించిపోతుంది. వ్యక్తిగత ఆరాధన అహంభావనతోనే మొదలయినప్పటికీ అది చివరికి విశ్వారాధనకి దారి తీస్తుంది. అక్కడ మన అహంభావము విశ్వంలో పరమాత్మలో విలీనమయిపోతుంది.

ఇక్కడ నేను 'వ్యక్తిగత ఆరాధన', 'విశ్వారాధన' అనే పదాలు వాడినప్పుడు నిజానికి దాని అర్థం వ్యక్తిగతంగా ఆరాధించము లేదా విశ్వాన్ని ఆరాధించటము అని అర్థం కాదు. నేను రెండు రకాల ఆరాధనా విధానాలను గురించి చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నాను. మనము వ్యక్తిగతంగా చేసుకునే పూజ ఒకటయితే, ఈ విశ్వాన్నంతటిని పూజించటము రెండవది. అవి ఏ విధంగా వ్యక్తుల హృదయాల్లో కొనసాగిపోతూ ఉంటాయో, అలాగే విశ్వంలో బాహ్యంగా మనకు కనబడవు. ఈ అధ్యాయంలో నేను మీకు సర్వసాధారణము అయిన బాహ్య పూజలు, ఆరాధనల గురించి చెప్పాలను కోవడం లేదు. ఇక్కడ పూజ, ఆరాధన అనగానే ఏదో ఒక విగ్రహము, దేవతా రూపము, పుష్పాలు, అగరబత్తులు, దీపాలు మొదలయినవి కావు. నేను మీకు చెపుతోంది అంతరంగ పూజ గురించి, మానవుని యొక్క మహోన్నతమయిన, ఉన్నతమయిన స్థాయి గురించి చెబుతున్నాను.

ఇప్పుడు నా ప్రియమయిన పాఠకులతో నా వ్యక్తిగత అనుభవాలను గురించి పంచుకోవాలనుకుంటున్నాను.

మూడు రోజుల క్రితం, ఉషోదయ కాలంలో, ఇంకా తూర్పు దిక్కున సూర్యోదయం కాక పూర్వమే, చీకటిగా ఉండగానే నాకు కొద్ది దూరం నడవాలనిపించింది. భగవంతుని సన్నిధిని అనుభవిస్తున్నాను. ఆశ్రమము ప్రధాన ద్వారం వైపుగా నడుస్తూ

తనువును నడిపించే ఆ దైవిక శక్తిని గురించి గుర్తు చేసుకుంటున్నాను. నా ప్రతి అడుగు భగవంతుని వైపుగా దారితీస్తుంది. అది ఆయన దివ్యమయిన శక్తి, ఆత్మశక్తి శరీరంలోని ప్రతి కదలికా కూడా ఆ దేవుని శక్తితోనే జరుగుతుంది. అందువలన నేను నా ప్రమేయం లేకుండా, గాలిలో తేలిపోతున్నట్లుగా, భగవంతుని శక్తితో దూరంగా ఉన్న కొండల వైపుగా నడక సాగించాను.

నాకు తెలియకుండానే నేను దాదాపుగా తన్మయత్వంతో రెండు మైళ్ళ దూరం నడిచాను. కొండల మీద నుండి జలపాతము క్రిందనున్న శివలింగము మీద ధారగా పడే ప్రదేశానికి చేరుకున్నాను. ఆ జలపాతాన్ని 'మల్లికార్జున ధార' అంటారు. శివునికి ప్రతిరూపము. ప్రకృతిలోనిదంతా భగవంతుని ప్రతిరూపమే కనుక మానవుడు దేవుని ప్రతిమను పూజించటము ఏదో ఒక విధంగా తప్పనిసరి అవుతుంది. విగ్రహం ద్వారా అతని ఆదర్శాన్ని అతను గుర్తించగలగాలి. బాగా చదువుకున్న వ్యక్తి, నాగరికత నేర్చినవాడు విగ్రహారాధనని అంగీకరించకపోవచ్చును. అతను తన భౌతిక దేహాన్ని రక్తమాంసాలతో కూడిన శరీరాన్ని ప్రేమించి, తన బుద్ధి శక్తిని, పూజించవచ్చును. ఇక్కడ మనము జీవన్ముక్తుని గురించి మాట్లాడుకోవడం లేదు. జీవితంలో వారు అన్నింటి నుండి స్వేచ్ఛను, విముక్తిని పొందినవారు, ఈ భౌతిక దేహము, మనస్సు, ప్రపంచానికి అన్నింటికి వారు అతీతులు. అలాంటి మహాత్ములందరికీ వందనాలు.

భగవంతుడు సర్వవ్యాపకుడు. అణువణువులోనూ చొచ్చుకొనిపోయిన వాడు, యావత్తు ప్రపంచంలోనూ, విశ్వమంతటా వ్యాపించినవాడు. అది ఒక వ్యక్తి భౌతికమయిన రక్తమాంసాలతో కూడిన దేహములో కావచ్చు లేదా బ్రహ్మాండమయిన గ్రహములోని తేజస్సులో కావచ్చును. అంతటా నిండి నిబిడీకృతమైన ఈశ్వరుడిని, ఆయన ఉనికిని అనుభూతి చెందాలి. అది అంతర్ముఖస్థితిలో కావచ్చు లేదా బాహ్యంగా ప్రపంచంలో కావచ్చు. ఆంతర్యంలోనూ, బాహ్యంలోనూ స్పష్టంగా విదితమయిన ఆ పరంజ్యోతి స్వరూపాన్ని ఒక్కటిగానే తెలుసుకోవాలి.

ఇక ఇప్పుడు నా వ్యక్తిగత అనుభవాలను గురించి చెపుతాను. నేను మౌనదీక్షలో ఉన్నకాలములో నేను పరమానందంగా నా వ్యక్తిగత పూజను మూడు పద్ధతుల్లో చేసేవాడిని. భౌతికమయిన పూజ, మానసికమయిన పూజ మరియు ఆధ్యాత్మిక మయిన పూజ. వీటిని గురించి మీకు మరింత స్పష్టంగా వివరిస్తాను.

**భౌతికమయిన ఆరాధన:** ప్రపంచాన్ని త్యజించిన సన్యాసి అయినా కూడా ఎలాంటి కదలికా లేకుండా రాయిమాదిరిగా ఉండలేడు. ప్రతిదినము ఆయన తన కార్యక్రమాలను నిర్వర్తించేటప్పుడు, పనులు చేసుకునేటప్పుడు కదులుతూనే



ఉంటాడు. భోజనము చేయటము, నడవటం, మాట్లాడటం, త్రాగటం, చేతులు, కాళ్ళు కడుక్కోవడం, స్నానం చేయటం ఇలా ప్రతిదీ పనే. కదలికే అవుతుంది. శరీరంలో ఎలాంటి కదలిక అయినా అది ఆ కదలికలు లేకుండా నిశ్చలంగా ఉండే ఈశ్వరుడికి సమర్పించే ఆరాధనగానే భావించాలి.

**మానసిక ఆరాధన:** నేను ఏ విధమయిన పని చేయకుండా, ఎలాంటి కదలికలు లేకుండా, నా శరీరం స్థిరంగా, ప్రశాంతంగా నిశ్చలంగా ఉన్నప్పుడు కూడా నా బుద్ధిలో రకరకాలయిన ఆలోచనలు, ప్రణాళికలు, చేయవలసిన వాటి గురించిన ఆలోచనలు వస్తూనే ఉంటాయి. అలాంటప్పుడు ఆలోచనలు చేయటం మంచిది కాదు అని నేను నిరాశపడను. దానికి బదులుగా నా ప్రతి ఆలోచనని నేను భగవంతుడికి సమర్పించే పూజగా భావిస్తాను. నా ఆలోచనలన్నీ కూడా ఆ దేవాది దేవుని పాదాల చెంత సమర్పించబడిన ఆరాధనా పుష్పాలు.

అగరుబత్తులు వెలిగించినప్పుడు, ఆ పొగ పైపైకి వెళ్ళి గాలిలో కలిసిపోయి నప్పటికీ వాతావరణమంతటిని సుగంధ భరితం చేసినట్లుగా ఆలోచనలు కూడా అలాంటివే. సర్వాంతర్యామి, సర్వవ్యాపకుడు. సర్వేశ్వరుడు అయిన భగవంతునికి అగరుబత్తి వెలిగించి పూజించినట్లుగా, మనలో కదిలే ఆలోచనలన్నింటిని ఆ దేవాది దేవునికి సమర్పించటము ఎంతో అద్భుతమయిన రకరకాలయిన ఆభరణాలు తయారయినట్లుగా, భగవంతుడి నుండే అన్నిరకాల ఆలోచనలు పుడుతున్నాయి. అలాగే మానసికమయిన తరంగాలు భగవంతుడి నుండే పుడుతున్నాయి. అక్కటికే అవి చేరుకుంటాయి. కనుక మన ఆలోచనలన్నింటినీ అవి బలహీనత అయినా గొప్ప సంకల్పము అయినా మన హృదయంలో అంతర్యామిగా కొలువై ఉన్న, విశ్వమంతా వ్యాపించి ఉన్న ఈశ్వరుడికే సమర్పించుదాము.

**ఆధ్యాత్మిక ఆరాధన:** అన్నింటిలోకి ఇది ఉత్తమోత్తమమయిన ఆరాధనా విధానము. మన భౌతిక శరీరము కదలికలు లేకుండా స్థిరంగా ఉన్నా, బుద్ధిలో ఆలోచనలు ఆటూ ఇటూ పరుగెత్తకుండా నిశ్చలస్థితి ఏర్పడినా, ఈ పవిత్రమయిన ఆరాధనలో బుద్ధిలోని ఆలోచనలు సరస్సులోని అలలు స్థిరంగా ఉన్నట్లుగా సమసిపోతాయి.

అక్కడ కేవలము ఒకే ఒక్క ఆలోచనాతరంగము ఉంటుంది. అది 'సోహం'. ఈ ఆరాధన అత్యంత సహజంగా, యాంత్రికంగా పగలురాత్రి భేదం లేకుండా జరిగి పోతుంది. నీవు చేయవలసినదల్లా ఒక్కటే, అది సాక్షిగా ఉండి గమనించటం. ఇది ఎంతో సహజంగా, మహోన్నతంగా జరిగే ప్రక్రియ. నీవు నడుస్తున్నా, నిద్రపోతున్నా, కలలు కంటున్నా కూడా ఈ ఆరాధన దానంతట అదే జరిగిపోతుంది. మౌనంగా

నీవు పదే పదే ఆ భగవంతుని చిన్ని గొంతుకతో చెప్పే ఆ 'సోహం...సోహం" నీ ప్రతి శ్వాసలోనూ వినవచ్చు. 'ఆ దివ్యత్వము నేనే', 'తేజస్సు నేనే', 'అంతటా నేనే నిండి ఉన్నాను', జ్ఞాన స్వరూపమై ఉన్నాను. ఆనంద స్వరూపంగా ఉన్నాను.

ఈ విధమయిన అపూర్వమయిన, అత్యున్నతమైన ఆలోచనలు కదులుతుండగా మల్లికార్జున ధార దగ్గర ఈశ్వరుని సన్నిధిలో ఒంటరిగా జలపాతం ఎదురుగా కూర్చుని ఏకధాటిగా ప్రవహిస్తున్న ఆ జలపాతము చేస్తున్న సంగీత ధ్వనులు వింటున్నాను. కొండ రాళ్ళపై నుండి జలపాతం నీటిధారలు పాయలుగా జాలువారి చివరికి ఏకమయి ఒక చోటికి కుండపోతగా పడుతున్నాయి.

సూర్యుడు ఇంకా ఆ జలపాతం వద్ద కనిపించటం లేదు. అది చాలా లోతయిన కొండలోయ కావటం వలన, అయినా సూర్యుని యొక్క వెలుగు నెమ్మదిగా అంతటా పరుచుకోవటం మొదలుపెట్టింది. అదంతా చాలా అద్భుతంగా, ఆహ్లాదంగా అనిపించ సాగింది. కొండలు, గుట్టలు, పెద్ద పెద్ద పొడవయిన వృక్షాలు, చిన్న పొదలు, చక్కగా వికసించిన పుష్పాలతో చుట్టు పక్కలంతా అందంగా పరుచుకుని ప్రకృతి ఎంతో మనోహరంగా ఉంది. పక్షుల కిలకిలారావాలు, తీయగా పాడుతున్న పిట్టలు, వాటన్నింటికన్నా జలపాతపు సవ్వడులు నాకు పవిత్రమయిన ఓంకారాన్ని గుర్తుకు తెస్తోంది. అక్కడి వాతావరణము నిజంగా ఎంతో ఆహ్లాదకరంగా, మనస్సును రంజింప చేస్తూ, బుద్ధికి ఉత్తేజాన్ని కల్గించే విధంగా ఉంది.

నేను ఆ ప్రకృతి సౌందర్యంలో లీనమయిపోయి వ్యక్తిగతమయిన పూజను మర్చిపోయి, విశ్వపూజలో నిమగ్నమయిపోవటంలో ఆశ్చర్యం ఏముంటుంది? అక్కడ పుష్పాలు అన్నీ భగవంతుని కోసమే వికసించాయి. ప్రతిదీ తనను తాను ఈశ్వరుడికి సమర్పించుకుంటుంది. అదంతా ఈశ్వరుడి వైభవము, ఆ విశ్వారాధనలో నేను కొండల్లో నివసించే తోటపల్లి గ్రామస్థులయిన గిరిజనులు చెట్లను నరకటం, స్త్రీలు నెత్తిమీద కుండల్లో నీరు తీసుకు వెళ్ళటము, పిల్లగాళ్ళు పశువుల మందలను మేపటమే గమనించాను. ఇదంతా విశ్వారాధన కాదా? స్త్రీలు, పురుషులు, బాలురు వారి వారి పనులు చేసుకోవటంలో తెలియకుండానే ఈశ్వరుడిని ఆరాధిస్తున్నారు. వారి విధులు నెరవేర్చడం కూడా ఈశ్వరుడి ఆరాధనే కదా!

చల్లగా తాకే మలయమారుతము, వెచ్చగా తాకే సూర్యుని నులివెచ్చని కిరణాలు, సముద్రపు అలలు నురగలు కక్కుతూ నాట్యమాడటము, నక్షత్రాల్లోకి మిలమిలలాడే కాంతి పుంజాలు ఇదంతా కూడా భగవంతుడిని వాటి పద్ధతిలో ఆరాధించటమే కదా! అందువలన నేను మౌనంగా, నా వ్యక్తిగత భావనని వదిలిపెట్టి విశ్వంలో



విలీనం చేసి చాలా సేపు అలా నిశ్చలంగా ఉండిపోయాను. చివరికి నేను నా కళ్ళు తెరిచినపుడు, అది నా జీవితంలోని మరుపురాని మధురమైన దివ్యానుభవాన్ని అందిస్తూ వందలకొద్దీ అందమయిన పక్షులు కిలకిలారావాలు చేస్తూ తమ మధురమయిన సంగీత ధ్వనులను, చాలా గొప్ప సహజమయిన ఆరాధనా పద్ధతిలో రకరకాల ధ్వనులను వినిపించసాగాయి.

ఆకాశంలో ఎగిరే పక్షుల నుండి మానవుడు ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అవి ఎంతో స్వేచ్ఛగా, సంతోషంగా ఎంత సహజంగా ప్రవర్తిస్తాయి? జీసస్ క్రీస్తు ఇలా చెప్పారు "పక్షులు విత్తనాలు నాటి, పంటలను పండించలేదు. ధాన్యాన్ని ప్రోగుచేసి దాచి పెట్టుకోలేదు. లేదా రేపటి కోసం కంగారు పడవు. స్వర్గలోకపు తండ్రి తన బిడ్డలందరి కోసము ఎంతో జాగ్రత్త తీసుకుంటాడు. వారు మానవులు అయినా, పక్షులయినా, పశువులయినా లేదా సృష్టిలోని అతి చిన్న, అత్యల్పమయిన ప్రాణి అయినా సరే మానవుడికి కావల్సినదల్లా భగవంతుని పట్ల విశ్వాసము మాత్రమే తన అంతర్యామిగా కొలువైన ఈశ్వరుడి పట్ల కనీసం ఆవగింజ అంతయినా విశ్వాసం కల్గి ఉండాలి." నేను జలపాతము పాదాల చెంత అతి దగ్గరగా కూర్చుని ఉండటం వలన అది నన్ను స్నానం చేయమని ఆహ్వానిస్తున్నట్లుగా అనిపించింది. గలగలా పారుతున్న ఆ జలపాతపు నీరు నా తలను తడపసాగింది. అప్పుడు నాలో ఒక్కటే ఆలోచన, ఒక్కటే ప్రార్థన, దానిని నేను నా ప్రియమయిన పాఠకులతో పంచుకోవా లనుకుంటున్నాను.

ఏ విధంగా జలపాతం నీరు ఒక్కసారిగా ప్రవహించి, ధారగా, ఏ విధమయిన ఆటంకము లేకుండా నా మీద పడుతున్నాయో, అదే విధంగా మన బుద్ధి కూడా మహోన్నతమయిన స్థితి వైపుగా నిరంతరాయంగా, నిరాటంకముగా ప్రవహించి చివరికి ఆ విశ్వంలో విలీనమయిపోవాలి. ఈ జీవితంలోని ప్రతి శ్వాస ఈశ్వరుడికి పూజగా మారిపోవాలి. ఈశ్వరుడు నిరాకారుడు, అఖండమయిన సచ్చిదానంద స్వరూపుడు అవధులు లేని, పరిమితులు లేని పరిపూర్ణుడు, జ్ఞాన స్వరూపుడు, ఆనంద స్వరూపుడు.

ప్రతి ఒక్కరి హృదయం లోపలా, బయటా శాంతి నెలకొనుగాక! ప్రపంచమంతటా శాంతి నెలకొను గాక! సూక్ష్మ జగత్తులోనూ అదే విధంగా విశాలమయిన, సంపూర్ణ మయిన స్థూల జగత్తులోనూ కూడా శాంతి నెలకొనుగాక! వ్యక్తుల మధ్య, దేశాల మధ్య, దేశాల మధ్య, ప్రపంచంలోని ప్రతి జీవరాశి మధ్య శాంతి సౌభాగ్యాలు, సంతోషము, ఆనందము, సఖ్యత, ఐక్యత పెంపొందుగాక!

# ఆనంద రామాయణము

(గత సంచిక తరువాయి) పరిష్కర్త : స్వామి సత్యాత్మానంద

## 4వ సర్గ (వృందాశాప వృత్తాంతము)

దశరథ ఉవాచ

కా వృందా కస్య భార్యా సా కథం శప్తో హరిస్తయా ।
తత్సర్వం విస్తరేణైవ కథయస్వమునీశ్వర ॥ 81

ముద్గల ఉవాచ

పురా జలంధరేణాసీద్యుద్ధం శ్రీశంకరస్య చ ।
వృందాపాతివ్రత్యబలాద్రక్షితం విష్ణునా తదా ॥ 82

జ్ఞాత్వాతద్దర్శితపథా పార్వత్యా ధర్షణాదినా ।
జాలంధరంపురం గత్వా తద్దైత్యపుటభేదనమ్ ॥ 83

పాతివ్రత్యస్య భంగాయ వృందాయాశ్చాకరోన్మతిమ్ ।
అథ వృందారకా దేవీ స్వప్నమధ్యే దదర్శహ ॥ 84

భర్తారం మహిషారూఢం తైలాభ్యక్తం దిగంబరమ్ ।
దక్షిణాశాగతం ముండం తమసా ప్యావృతం తదా ॥ 85

తతః ప్రబుద్ధా సా బాలా తం స్వప్నం స్వం విచిన్వతీ ।
కుత్రాపి నాలభచ్ఛర్మ గోపురాట్టాలభూమిషు ॥ 86

తతః సఖీద్వయయుతా నగరోద్యానమాగతా ।
వనాద్వనాంతరం యాతా దదర్శాతీవ భీషణౌ ॥ 87

రాక్షసౌ సింహవన్నాదౌ దంష్ట్రానయనభీషణౌ ।
తౌ దృష్ట్వా నిహ్వాలాఽ తీవ పలాయనపరా తదా ॥ 88

దదర్శ తాపసం శాంతం సశిష్యం మౌనమాస్థితమ్ ।
తతస్తత్కంఠమాసజ్య నిజబాహులతాం భయాత్ ॥ 89

మునే మాం రక్ష శరణమాగతామిత్యభాషత ।
తత్తస్యా వచనం శ్రుత్వా ధ్యానం ముక్త్వా స వై మునిః ॥ 90

ఉన్మీల్య నయనే వృందాం హృది దృష్ట్వాఽ బ్రవీద్వచః ।
తిష్ఠ బాలికే హ్యత్ర మా భయం కురు సర్వథా ॥ 91

ఇత్యుక్త్వా పురతో దృష్ట్వా రాక్షసౌ మునిసత్తమః ।
నిర్భర్త్సయంతౌ హుంకారైః క్రోధేన మహతా వృతః ॥ 92



తౌతద్ధుంకారతస్త్రస్తౌ పలాయనపరౌ తదా ।
తత్సామర్థ్యం మునేర్దృష్ట్వా వృందా సా విస్మయావృతా ॥ 93

### వృందాశాపముచేత శ్రీహరికి రామావతారము వచ్చుట.

దశరథమహారాజు మరల ఇట్లు విన్నవించెను, (80) "తాపసోత్తమా! ఆ వృంద ఎవరు? ఆమె ఎవరి యిల్లాలు? ఆమెచే శ్రీహరి యేల శపింపబడెను? ఆ సంగతిని సవివరముగా వివరించి చెప్పవలయును," అని సంప్రార్థించగా, ముద్గలముని యిట్లు చెప్పనారంభించెను. "పూర్వము జలంధరుడు అను రాక్షసునికి శ్రీమత్పరమేశ్వరునితో ఘోర యుద్ధము జరిగెను. అపుడు జలంధరునికి అతని భార్య వృంద అను ఆమె, తన పాతివ్రత్య ప్రభావముచే తన భర్తను రక్షించుచుండెను. అపుడు శ్రీమహావిష్ణువు ఈ విషయము పార్వతివలన తెలిసికొని, మారువేషమున జలంధరపురమునకు వెడలి వృందా పాతివ్రత్యమును భంగము చేయదలచెను. ఆ పిదప ఒకరాత్రి స్వప్నములో ఆ వృందా దేవి 'తన పతి అభ్యంగనము చేసికొని, దిగంబరుడై దున్నపోతునెక్కి పోవుచున్నట్లును, చీకట్లుకమ్మి అతడు బోడితలతో దక్షిణాభిముఖుడైనట్లును' కలగని, తెల్లవారి లేచి, తను దర్శించిన స్వప్నమునే చింతించుచు, మనసు అశాంతి నంది, ఇరువురు చెలికత్తెలతో నగరములోని ఉద్యాన వనమునకు వెళ్ళెను. అక్కడి నుండి మరో వనమునకును, అటునుండి మరో వనమునకును తిరిగినను శాంతి పొందలేకపోయెను. ఆ ఉద్యాన వనములో కోరలచే మిక్కిలి భయంకరాకారులైన సింహనాదములు చేయుచున్న ఘోరరాక్షసులను ఇరువురిని చూచి, భయభ్రాంతయై పరుగెత్తెను. ఇట్లు కొంతదూరముపోగా, నొకచోట ఒక ముని మౌనముగా శాంతుడై, శిష్యులతోడ కూర్చుండియుండుటను జూచి, భయముతో ఆ మునిసన్నిధికి చేరి, నమస్కరించి, "మునీంద్రా! శరణాగతయైన నన్ను రక్షింపుము," అని వేడెను. వేడుచున్న ఆ వృందాదేవి మాటలను వినిన ఆ ముని ధ్యానమును వదలి బహిర్ముఖుడై కండ్లు తెరచి,

ప్రణమ్య దండవద్భూమౌ మునిం వచనమబ్రవీత్ ।
వృందోవాచ
రక్షితా ద్య త్వయా ఘోరాత్ భయాదస్మాత్కృపానిధే ॥ 94

కించిద్విజ్ఞప్తుమిచ్ఛామి కృపయా తద్వదస్వ మామ్ ।
జలంధరో హి మే భర్తా రుద్రం యోద్ధుం గతః ప్రభో ॥ 95

స తత్రాస్తే కథం యుద్ధే తన్మే కథయ సువ్రత ।
మునిస్తద్వాక్యమాకర్ణ్య కృపయోర్ధ్వమవైక్షత ॥ 96

తావత్కపీ సమాయాతౌ తం ప్రణమ్యాగ్రతః స్థితౌ ।
తతస్తత్ భ్రూమాలతాసంజ్ఞా ప్రత్యుక్తౌ గగనాంతరాన్ ॥ 97

గత్వా క్షణార్ధదాగత్య వానరావగ్రతః స్థితౌ ।
శిరః కబంధహస్తౌ చ దృష్ట్వా బ్ధితనయస్య సా ॥ 98

పపాత మూర్ఛితా భూమౌ భర్తృవ్యసనదుఃఖితా ।
కమండలుజలైస్సిక్తా మునినాఽఽ శ్వాసితా తదా ॥ 99

రుదిత్వా సుచిరం వృందా తం మునిం వాక్యమబ్రవీత్ ।
వృందావాచ
కృపానిధే మునిశ్రేష్ఠ జీవయైనం మునే ప్రియమ్ ॥ 100

త్వమేవాస్య పునః శక్తో జీవనాయ మతో మమ।
మునిరువాచ
నాయం జీవయితుం శక్యో రుద్రేణ నిహతో యుధి ॥ 101

తథాపి త్వత్కృపావిష్టః పునః సంజీవయామ్యహమ్ ।
ఇత్యుక్త్వాంతర్దధే యావత్ తావత్సాగరనందనః ॥ 102

వృందామాలింగ్య తద్వక్త్రం చుచుంబప్రీతమానసః ।
అథ వృందాఽ పి భర్తారం దృష్ట్వా హర్షితమానసా ॥ 103

రేమే తద్వనమధ్యస్థా తద్యుక్తా బహువాసరమ్ ।
కదాచిత్సురతస్యాంతే దృష్ట్వా విష్ణుం తమేవ హి ॥ 104

నిర్భర్త్స్య క్రోధసంయుక్తా వృందా వచనమబ్రవీత్ ।
వృందోవాచ
తవ జ్ఞాతం హరే శీలం పరదారాభిగామినః ॥ 105

త్వం జ్ఞాతోఽ సి మయా సమ్యక్ మయాప్రత్యక్షతాపసః ।
యౌ త్వయా మాయయా ద్వౌ తౌ స్వకీయౌ దర్శితౌ మమ ॥ 106

తావేవ రాక్షసౌ భూత్వా తవ భార్యాం వినేష్యతః ।
జయవిజయనామానౌ జ్ఞాతౌ కృత్రిమరూపిణౌ ॥ 107

తన యెదమీదనున్న వృందను జూచి, “ఓ అమ్మాయీ! భయపడవలదు”, అని చెప్పి యెదుటనున్న రాక్షసులను చూచి క్రుద్ధుడై, హుమ్మని ధిక్కరించెను. అపుడు వారు ఆ హుంకార మాత్రమునకు వెరచి, వెనుకకు పరుగెత్తిరి. మునిపుంగవుని యిట్టి సామర్థ్యమును జూచి, యాశ్చర్య పరవశయయిన వృంద ఆ మునికి



నమస్కరించి, “తాపసోత్తమా! దయానిధియగు నీవు నన్నిపుడు మహాభీతినుండి కాపాడితివి. నేనొక సంగతిని విన్నవించెదను, కరుణించి ఆ సంగతిని నాకు చెప్పవలయు. అదియేమనిన, జలంధరుడు నా భర్త. ప్రస్తుతము ఆయన రుద్రునితో యుద్ధమునకు పోయెను. అతడిప్పుడెట్లున్నాడు?” అని సవినయముగా ప్రార్థించెను. అందుకు ముని దయతో అంతరిక్షమును చూచుచు, ఆ వేళకు గగనమున వచ్చి నిలచి, నమస్కరించుచున్న ఇద్దరు వానరులను చూచి, కనుబొమ్మలచే సంజ్ఞచేసి పంపెను. ఆ ఇరువురు వానరులు క్షణకాలమున పోయి జలంధరుని మృతదేహమును తీసుకువచ్చిరి. సముద్రసుతుడగు తన భర్త శవమును జూచి, పతివియోగ దుఃఖితయై వృంద నేలపైబడి, మూర్ఛనొందెను. అపుడు మునివర్యుడు తనచేతిలోని కమండలము లోని జలమును ఆమెపై జల్లి, ఓదార్చెను. ఆమె ఎంతో దుఃఖించుచు మునితో, “కృపాళువైన మహానుభావా! మునిప్రియుడగు నా భర్తను బ్రతికింపుము. నీవే యితని బ్రతికించుటకు శక్తుడవని నమ్ముచున్నాను,” అని వేడుకొనెను. అందుకు ముని “రుద్రునిచేత చచ్చిన యితని బ్రతికంచుటకు వీలుపడదు. అయినా నీ మీద దయతో నేను ఇతనిని మరల బ్రతికించెదను,”.

### గుణాల కతీతుడవు కమ్ము

పథికుడొకడు అడవి ప్రయాణం చేస్తుండగా ముగ్గురు దొంగలతన్ని పట్టుకున్నారు. ఒకడు అతణ్ణి తాడుతో బంధించాడు. రెండవవాడు చంపడానికి కత్తి తీశాడు. మూడవ అతను మాత్రం అతణ్ణి వదిలి వేయమన్నాడు. ప్రక్కనున్న వూరికే అతను వెళుతున్నాడని తెలుసుకుని, గ్రామ చివర వరకు అతణ్ణి పంపి “నిర్భయంగా యిక వెళ్ళు” అని పంపాడు. “నిన్ను ఊళ్ళో వరకూ తీసుకునివెళితే రక్షకభటులు నన్ను పట్టుకుంటారు. అందుకని వెంట రాలేకపోతున్నారు.” అని కూడా అన్నాడు.

ఈ ముగ్గురు దొంగలెవరో తెలుసుకుందాము. మనల్ని ఆశ్రయించుకున్న సత్వ, రజో, తమో గుణాలే యీ ముగ్గురూను. శరీరాన్ని బంధించే కోర్కెలే రజోగుణం. నిద్రా, అలసటా అనే ఖడ్గంతో మనల్ని హరించేదే తమోగుణం. రజో, తమో గుణాల్నించి మనలల్ని విడుదల చేసేదే సత్వగుణం. సత్వగుణం ఆత్మ ప్రాప్తికి మార్గం చూపుతుంది. కాని ఆత్మ సాక్షాత్కారం ఈయలేదు. ఈ మూడు గుణాల్నీ అతిక్రమించినపుడే సమాధి స్థితి సాక్షాత్కారం కలుగుతాయి. అట్టి అనుభవం కలిగిన వారు మనకీ విషయం చెప్పడానికి తిరిగిరారు. ఆ బ్రహ్మంలో లీనమైపోతారు. శివత్వం చెందినవాడు దూషణ, భూషణాల కతీతుడు, సమత్వ బుద్ధి గలవానికదే ఆనందం. –స్వామి రామదాసు

# ఏకజీవ వాదము - దృష్టి-సృష్టి వాదము

(సెప్టెంబరు సంచిక తరువాయి) -స్వామి బోధాత్మానంద సరస్వతి

ప్రవచనం - 3

తాడు-పాము ఉదాహరణలో తాడును పాముగా చూసాము, పదిహేను మంది వెళ్ళారు. అందరు దానిని పాముగానే చూసి భయపడి పారిపోయి చర్చ మొదలు పెట్టారు నీవు పామును చూసావా? చాలా పెద్ద పాము, మరొకరు అంటున్నారు అవును నేను చూసాను అది చాలా పెద్ద పాము. ఇప్పుడు ప్రశ్న ఏమిటనగా పదిహేను మంది భ్రాంతి పామును చూసి దాని గురించి చర్చ చేస్తున్నారు. వాళ్ళంతా ఒకే పామును చూసారా లేదా? ఆ పదిహేనుమంది ఒకే పామును చూసి చర్చిస్తున్నారా లేదా ఎవరికి వారే భ్రాంతి చెంది అందరమూ ఒకే పామును గురించి చర్చిస్తున్నాము అనుకుంటున్నారా? వాళ్ళంతా కూడా ఎవరికి వారే భ్రాంతి చెంది మేమంతా ఒకేదానిని చూసాము అని చర్చిస్తూ ఉన్నారు అనేది స్పష్టం. ఎందుకు అది వ్యక్తిగత భ్రాంతి? ఎందుకనగా ఒక వ్యక్తి యొక్క భ్రాంతి ఇంకొక వ్యక్తికి తెలియదు అనగా నా మనస్సులో ఉన్న భ్రాంతిపాము, నేను అర్థం చేసుకున్నది ఇతరులకు తెలియదు. అందువలన నేను తాడు-పామును తాడుగా తెలుసుకున్నపుడు నా యొక్క భ్రాంతి తొలగిపోతుంది, సరైన జ్ఞానాన్ని నేను పొందాను, అది తాడు అని ఎవరికీ తెలియదు, వాళ్ళంతా కూడా పామును చూస్తున్నారు. ఇటువంటి విషయాలలో వ్యక్తిగత భ్రాంతి అనేది ఉంటుంది. ప్రతి ఒక్కరి భ్రాంతి వేరేగా ఉంటుంది. దీనిని మనం ఖండించలేము. ఉదాహరణ స్పష్టం. ఇప్పుడు ప్రపంచం సంగతి ఏమిటి అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది? ఓ! ప్రపంచాన్ని నేను చూసాను, నేను చూసాను అనేది సరైన సమాధానం, మనమంతా ఈ ప్రపంచాన్ని చూస్తున్నాము అన్నప్పుడు వాస్తవానికి ఇదంతా ఎవరి భ్రాంతి అనేది ప్రశ్న. పదిహేను మంది కాదు ఇక్కడ చాలామంది ఉన్నారు, కేవలం మనుషులే కాదు, జంతువులు, పక్షులు చాలా ఉన్నాయి. ప్రతిఒక్కరు వాళ్ళ యొక్క భ్రాంతిని చూస్తున్నారు. ఎవరి భ్రాంతిలో మనము నివసిస్తున్నాము అనే ప్రశ్న సంభవిస్తుంది.

దృష్టి-సృష్టి వాదము ప్రకారము (ఇప్పుడు మనము మరొక సోపానమునకు వెళుతున్నాము). ఈ సృష్టి ఎవరియొక్క దృష్టి? దేవదత్త యొక్క దృష్టి అనగా దేవదత్త యొక్క జ్ఞానము తాడు-పాము దేవదత్తకు మాత్రమే తెలుసు, యజ్ఞదత్తకు తెలియదు. చైత్ర జ్ఞానం చైత్రకు మాత్రమే తెలుస్తుంది. మైత్రకు తెలియదు అటువంటప్పుడు ఎవరి భ్రాంతి ఇది? ఇక్కడ ముఖ్య సమాధానం ఇది హరణ్యగర్భ యొక్క భ్రాంతి, హిరణ్యగర్భ అనగా మొదటి జీవుడు. ప్రళయం సంభవించిన తరువాత నూతన ఉత్పత్తి జరిగినప్పుడు ఏ జీవుడు అయితే మొదటగా ఉద్భవిస్తాడో అతడే హిరణ్యగర్భ, మనం పురాణాలలో బ్రహ్మ అని చెప్పుకుంటాము లేదా విశ్వముతో తాదాత్మ్యము



చెంది ఈ సృష్టి అంతా నేను అని చెప్పే విశ్వజీవి, అతడే హిరణ్యగర్భ. ఇది హరణ్యగర్భ యొక్క సృష్టి అనగా అతని దృష్టి-సృష్టి. వాస్తవానికి అతను బ్రహ్మ కానీ తనను తాను జీవుడిగా తప్పుగా అర్థం చేసుకున్నాడు. తనను తాను జీవుడిగా భావించి ఈ ప్రపంచాన్ని కల్పించాడు. ఇది వాస్తవానికి దృష్టి-సృష్టి వాదము నుండి ఏకజీవ వాదమునకు తీసుకెళుతుంది. జీవుడు ఒక్కడే ఉన్నాడు, ఆ జీవుడే హిరణ్యగర్భ. ఆ అంశములోనే వెళ్ళడానికి ముందు మరొక ప్రశ్న.

ఈ ప్రపంచం అంతా హిరణ్యగర్భ యొక్క కల్పన అని నేను అర్థం చేసుకున్నాను. ఈ కల్పనలో మనమంతా కూడా ఉన్నాము, మనమంతా వస్తూ ఉన్నాము, పోతూ ఉన్నాము. జననము మొ॥ "ఈజ్ఞానము వలన నాకు ప్రయోజనము ఏమిటి? ఒకవేళ ఇది అతని కల్పన లేదా మరొకరి కల్పన అయితే అతను జ్ఞానాన్ని పొందుతాడు, అతను మేలుకుంటాడు. అయితే దీనిని తెలుసుకొని నేనేం చేయాలి?" దృష్టి-సృష్టి వాదములో లేదా ఏకజీవవాదములో సూక్ష్మపరచడం కోసం మరింత కుదించవలసి ఉంటుంది. ఏమిటది? వాస్తవానికి ఆ హిరణ్యగర్భను నేనే. నేను బ్రహ్మను, అజ్ఞానం వలన హిరణ్యగర్భను అయ్యాను. ఈ హిరణ్యగర్భనే ఈ సృష్టిని కల్పించాడు. ఆ సృష్టిలో అనేక స్థూల దేహాలు, సూక్ష్మ దేహాలు ఉన్నాయి. అనేక జీవులు ఉన్నారు అని నేను చెప్పడంలేదు. ఒక బ్రహ్మ-ఒక అవిద్య కలిసి ఒక జీవుడు, ఒక అవిద్యా అనగా మూలావిద్య. ఒక జీవుడు అనేక స్థూల సూక్ష్మ శరీరాలను కల్పిస్తున్నాడు. ఈ జీవుడు మరో భ్రాంతిలో పడిపోయి ఒక్క స్థూల, సూక్ష్మ శరీరముతో తాదాత్మ్యం చెంది ఇదే నేను అంటున్నాడు స్వప్నంలో వలె, మనం నిద్రపోతున్నాము ఆ నిద్రలో మనం అనేక వస్తువులను చూస్తున్నాము. అనేక ప్రజలు, పర్వతాలు, నదులు అన్నీ ఉన్నాయి. భగవంతుడి యొక్క విభూతి హిమాలయాలున్నాయి. గంగాదేవి ఉంది, అక్కడ మనం ఒక వ్యక్తిని చూసాము "ఓ ఇది నేనే" అని అంటున్నాను. స్వప్నమంతా నాదే అయినప్పటికీ నేను ఒక వ్యష్టితో తాదాత్మ్యం చెంది ఇతరులతో రాగద్వేషాలు ఏర్పరచుకుంటున్నాను ఎందుకంటే జాగ్రత్‌లో ఉన్న రాగద్వేషాలు సరిపోవడం లేదు నాకు. నేను ఎక్కడికి వెళ్ళినా అది జాగ్రత్ అయినా స్వప్నమయినా నేను ఇది మొదలుపెడతాను. మనకున్న వృత్తి ఇదొక్కటే అదే రాగద్వేషాలను సృష్టించుకుంటూ పోవడమే. ఎందుకంటే ద్వైత బుద్ధి అనేది ఉంది కనుక రాగద్వేషాలు వస్తాయి. ఇప్పుడు నీవు ఒక వ్యక్తితో తాదాత్మ్యం చెందితే మిగతా వాళ్ళందరితో రాగము లేదా ద్వేషము ఏర్పడుతుంది. దీనివలన స్వప్నంలో కూడా సుఖము, దుఃఖము నిరంతరంగా ఏర్పడుతూనే ఉంటాయి. ఎప్పుడైతే నేను స్వప్నం నుండి మేలుకుంటానో అప్పుడు నాకు ఎవరి యందు రాగము ఉందో నేనే, ఎవరియందు ద్వేషము ఉందో అది నేనే, అంతా నేనే, అన్ని వస్తువులు నేనే అని అర్థం చేసుకుంటాను.

**మాండూక్యపనిషత్తు కారికః**
**కల్పయత్యాత్మనాత్మానమాత్మా దేవఃస్వమాయయా ।**
**స ఏవ బుధ్యతే భేదానితి వేదాన్తనిశ్చయః ॥**

బ్రహ్మ స్వరూపమైన, దైవరూపమైన ఆత్మ తనయొక్క మాయ ద్వారా ఈకల్పన అంతా చేసి ఆ ఆత్మనే ఈ అనేకత్వాన్ని చూస్తుంది. స ఎవ భేదాన్ బుధ్యతే. అతనికి ఈ మాయ నుండి బయటపడటానికి ఉపదేశం అవసరం. అతనికి ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరాన్ని బోధత అనే సూచన అవసరం. ఆ జీవుడు వాస్తవానికి ఎవరో కాదునేనే, దృష్టి-సృష్టి వాదములో ప్రపంచానికి సంబంధించిన దిగులు నీకు ఉండదు. ఎవరున్నారు, ఎవరు లేరు, ఈ వ్యక్తికి ఏం జరుగుతుంది మరియు దీని సంగతేమిటి, దాని సంగతేమిటి, నీ దృష్టి అంతా నన్ను మేలుకొలపడం లోనే ఉంటుంది. వేరొకటి అంటూ లేదు. ఈ హిరణ్యగర్భ జీవుడి కంటే ఏదైనా వేరుగా ఉందంటే అది ఈ హిరణ్యగర్భ జీవుడి యొక్క కల్పన మాత్రమే. అందువలన ఎవరైతే బహిర్ముఖతను కలిగి ఉన్నారో, బాహ్యకర్మలయందు ఆసక్తి కలిగి ఉన్నారో వారికి ఈ దృష్టి-సృష్టి వాదము వర్తించదు. ఈ ఉపదేశమనేది కేవలం ఉత్తమ అధికారికి మాత్రమే. వాస్తవానికి వీరే వేదాంతము నుండి పూర్తిగా ప్రయోజనమును పొందుతారు. ఇతరులకు సమయం పడుతుంది ఎందుకనగా జగత్ మిథ్యా అని చెప్పాలనిపిస్తుంది, కానీ అంగీకరించాలనిపించదు. మనకు ద్వైతం కావాలనుంటుంది, మనకు వివిధ రకాలుగా నానాత్వం అనేది చాలా ఇష్టం. మనకు ఆత్మీయులు మరియు ప్రియమైన వారు ఉంటారు, మరియు పేరు ప్రతిష్ఠలు కావాలి. ఒకవేళ నేను ఒక్కడినే ఉంటే ఏమిటి లాభం? ఎవరూ గుర్తించరు నన్ను. నాకు కొంత హోదా అనేది ఉండాలి. వేదాంతం అంతా భ్రాంతి అని చెబుతుంది. అందువలన ఇది ఎవరి దృష్టి-సృష్టి అనేది ప్రశ్న. ఇది హిరణ్యగర్భ యొక్క దృష్టి-సృష్టి, వాస్తవానికి హిరణ్యగర్భ బ్రహ్మ. అవిద్య వలన అతను హిరణ్యగర్భ అయ్యాడు. ఆ తరువాత మరో అవిద్య ద్వారా ఒక శరీరముతో తాదాత్మ్యము చెంది ఇదే నేను అంటున్నాను. ఈ తాదాత్మ్యాన్ని వదిలి పెట్టలేకపోతున్నాము. మరియు "నాకు వేదాంత చదవాలనుంది అంటున్నాను. నేను బ్రహ్మ అని తెలుసుకోవాలను కుంటున్నాను, మిథ్యా అని తెలుసుకోవాలను కుంటున్నాను. నాకు మోక్షం కావాలి," వాస్తవానికి నీకు మోక్షం కావాలని లేదు. ఊరికే చెబుతున్నావు. ఒకవేళ నాకు మోక్షం కావాలంటే అన్నీ వేరుగా ఉంటాయి, దీనిని మనం దృష్టిలో ఉంచుకోవాలి. మేలుకోవడం అనగా నానాత్వం అనేదే లేదు. జాగే జథ సపన భ్రమ జాయిా. మేలుకోవడం అనగా భ్రాంతి ద్వారా ఏర్పడిన వస్తువులు, అనుభవాలు, జ్ఞానము అన్నీ తొలగిపోవడం.

**(సశేషం)**



# సర్వ వేదాంత సిద్ధాంత సారసంగ్రహం

॥ఓం॥

సర్వ వేదాన్తసిద్ధానత్తసారసఙ్గ్రహః
శ్రీమత్పూజ్యభగవత్పాదశఙ్కరాచార్యవిచరితః
శఙ్కరప్రసాదినీ టీకా సహితః (పూజ్యశ్రీ బోధాత్మానంద సరస్వతి స్వామి)

**వేదాన్తశాస్త్రసిద్ధాన్తసారసఙ్గ్రహ ఉచ్యతే**
**ప్రేక్షావతాం ముముక్షూణాం సుఖబోధోపపత్తయే ॥5॥**

వివేకముతో కూడి మోక్షము పొందాలనుకునే వారికి జ్ఞానమును సులభముగా అర్థం చేసుకోవడం కోసం వేదాంత శాస్త్రము యొక్క సిద్ధాంతాల సారమును సంగ్రహముగా తెలియజేస్తున్నారు.

**ప్రేక్షావతాం వైదికధర్మమార్గపరాణాం నిత్యానిత్యవివేకినాం యేషాం బుద్ధిగత మోహకాలుష్యం నిర్గతం తేషాం ముముక్షూణామేషణాత్రయవినిర్ముక్తానాం బ్రహ్మ జిజ్ఞాసూనాం కృతోపాస్తినాం బన్ధస్య త్రైకాలికాత్యన్తాభావ ఆత్మనశ్చ త్రివిదపరిచ్ఛేదమ తిచిక్రమిషూణాం సుఖబోధోపపత్తయే, సుఖేనానాయాసేన బోధో జ్ఞానం ప్రమాఽపరోక్షానుభవస్తస్యోపపత్తయే వేదాన్తశాస్త్రసిద్ధాన్తసారసఙ్గ్రహో వేదాన్తో వేదానా మన్తో నిర్ణయః యస్మిఞ్ఛాస్త్రే, తద్వేదాన్తశాస్త్రమ్। తస్య సిద్ధాన్తా వేదాన్తశాస్త్రసిద్ధాన్తేషాం సారసఙ్గ్రహో రసః "రసో వై సః", యథా కుసుమానాం మకరన్ద. ఉచ్యతే కథ్యతే నిరూప్యత ఇత్యర్థః।**

ప్రేక్షావతాం అనగా వేదాలు సూచిన్చినటువంటి ధర్మమార్గమును అనుసరించే వారు, నిత్య వస్తువు ఏది అనిత్య వస్తువు ఏది అనే వివేకమును చేసేవారు, ఎవరి బుద్ధిలో మోహము అనే కాలుష్యము పూర్తిగా తొలగిపోయిందో ఆ ముముక్షువులు, సంతానము యందు కోరికను, ధనము యందు ఆశను, పేరు ప్రతిష్టల యందు ఇచ్ఛను త్యజించినవారు, బ్రహ్మను తెలుసుకోవాలనే కోరిక ఉన్నవారు, ఉపాసన ద్వారా సగుణ బ్రహ్మ సాక్షాత్కారం పొందినవారు, ఆత్మయందు మూడు కాలాలలో బంధమనేదే లేదు మరియు దేశ, కాల, వస్తు పరిచ్ఛేదములు లేవు అని తెలుసు కోవాలనుకునే వారందరు సులభముగా అనాయాసముగా జ్ఞానమును అర్థం చేసుకోవడం కోసం, అపరోక్ష జ్ఞానమును పొందడం కోసం వేదాంతశాస్త్ర సిద్ధాంత సారసంగ్రహంను తెలియజేస్తున్నారు. "సారము అనగా అంతిమ ప్రతిపాదనం, తై.ఉ.లో పరమాత్మ స్వరూపము సారము" అని తెలియజేశారు. వేదాలయొక్క అంతిమ నిర్ణయము వేదాంతము. ఏ శాస్త్రములో అయితే ఈ వేదాంత నిర్ణయము

ఉంటుందో అది వేదాంత శాస్త్రము, దాని యొక్క సిద్ధాంతమే వేదాంతశాస్త్ర సిద్ధాంతం, ఆ సిద్ధాంతాల యొక్క సారమును వివరముగా తెలియజేసేదే వేదాంతశాస్త్రసార సంగ్రహము. ఈ సారము కుసుమాలలో ఉండే మకరందము వంటిది.

**చిన్తాం ప్రకృతసిద్ధ్యర్థాముపోద్ఘాతం ప్రచక్షత ఇత్యుక్త్యా ప్రకరణగ్రన్థస్యోపోద్ఘాతముక్త్వాధునా**

**గ్రన్థప్రవృత్తిప్రయోజకజ్ఞానవిషయోఽనుబన్ధో నిరూప్యతే ।**

విషయ ప్రతిపాదనమునకు సంబంధించిన ఆలోచనను ఉపోద్ఘాతము అని తెలియజేస్తూ ప్రకరణ గ్రంథము యొక్క ఉపోద్ఘాతమును వివరించి ఇప్పుడు అనుబంధమును నిరూపిస్తున్నారు. గ్రంథము ఏ జ్ఞానాన్ని అయితే తెలియజేస్తుందో ఆ విషయమును తెలుసుకున్నప్పుడే గ్రంథమును అధ్యయనం చేయాలనే ప్రవృత్తి కలుగుతుంది అదే అనుబంధము.

**అనుబంధనిరూపణమ్**

**అస్య శాస్త్రానుసారిత్వాదనుబన్ధచతుష్టయమ్।**
**యదేవ మూలం శాస్త్రస్య నిర్దిష్టం తదిహోచ్యతే ॥6॥**

గ్రంథము యొక్క అనుబంధ చతుష్టయము శాస్త్రాన్ని అనుసరించి ఉండడం వలన ఏదైతే శాస్త్రము యొక్క అనుబంధ చతుష్టయముగా నిర్దేశించబడినదో అదే ఈ గ్రంథము యొక్క అనుబంధ చతుష్టయము.

యద్వేదాన్తశాస్త్రస్య మూలం నిర్దిష్టమనుబన్ధచతుష్టయం తదేవాస్య గ్రన్థస్య వేదాన్త శాస్త్రానుసారిత్వాద్వేదాన్తస్య

ప్రకరణత్వాచ్చ "శాస్త్రైకదేశసమ్బద్ధం శాస్త్రకార్యాన్తరే స్థితమ్" ఇత్యనుబన్ధ చతుష్టయం సమానమేవ। తదిహోచ్యతే స అనుబన్ధ ఉచ్యతేఽ ధునా ।

వేదాంతశాస్త్రము యొక్క విషయమే ప్రకరణ గ్రంథం యొక్క అనుబంధం అని నిర్దేశించబడినది. వేదాంతశాస్త్రం యొక్క విషయమే ప్రకరణ గ్రంథం యొక్క విషయము అయి, శాస్త్రములో ఉన్న అనేక విషయాలలో ఒక అంశమును గానీ లేదా కొన్ని అంశములను గానీ తీసుకొని మరొక విధంగా, మరొక ప్రక్రియ ద్వారా వివరించడమే ప్రకరణ గ్రంథం యొక్క ప్రయోజనం. ఈ గ్రంథము వేదాంత శాస్త్రమును అనుసరిస్తున్నందువలన, ప్రకరణ గ్రంథముగా చెప్పబడుతున్నందువలన, దాని అనుబంధమే ఈ గ్రంథముయొక్క అనుబంధం. అందువలన అనుబంధ చతుష్టయం సమానం. ఆ అనుబంధమును ఇప్పుడు తెలియజేస్తున్నారు.

తత్కిమ్? ఇత్యుచ్యతే –



అది (అనుబంధ చతుష్టయం) ఏమిటి? అనగా తెలియజేస్తున్నారు.

**అధికారీ చ విషయః సమ్బన్ధశ్చ ప్రయోజనమ్।**
**శాస్త్రారమ్భఫలం ప్రాహురనుబన్ధచతుష్టయమ్ ॥7॥**

అధికారి, విషయము, ప్రయోజనము మరియు సంబంధమును అనుబంధ చతుష్టయము అంటారు. శాస్త్ర అధ్యయనమును ప్రారంభించడానికి ఈ అనుబంధ చతుష్టయము ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

అధికారీ – ముముక్షుర్బ్రహ్మప్రమిత్సుః సాధనచతుష్టయసమ్పన్నః ప్రమాతా।

మోక్షమును పొందాలనే కోరిక, బ్రహ్మను తెలుసుకోవాలనే అభిలాషతో పాటు, సాధన చతుష్టయ సంపత్తి కలిగిన సాధకులు లేదా ప్రమాత అధికారి.

**విషయః–యస్మిన్వేదాన్తానాం షడ్విధలిఙ్గైః సమన్వితం తాత్పర్యమ్। జీవబ్రహ్మైక్యం ప్రమేయమ్**

వేదాంత శాస్త్రముల యొక్క తాత్పర్యమును షడ్విధలిందముల ద్వారా నిర్ణయిస్తారు. ఆ తాత్పర్యమే జీవుడు మరియు బ్రహ్మ ఒకటే వేరు కాదు, అదే ప్రమేయము.

**సంబంధః– విషయస్య గ్రన్థేన ప్రతిపాద్యకభావో బోధ్యబోధకభావో వా సంబంధః। ప్రమాణప్రమేయసమ్బన్ధః ।**

ఏ విషయాన్ని తెలుసుకోవాలనుకుంటామో గ్రంథము ఆ విషయాన్నే తెలియజేస్తే అప్పుడు విషయానికి గ్రంథానికి మధ్య సంబంధం ఉన్నట్లు, విషయము–తెలియబడేది, గ్రంథం–తెలియజేయునది. తెలియబడేది ప్రతిపాద్యము లేదా బోధ్యము, తెలియజేసేవాడు ప్రతిపాదకుడు లేదా బోధకుడు, ప్రతిపాద్యము మరియు ప్రతిపాదకుడి మధ్య సంబంధం, బోధ్యము మరియు బోధకముల మధ్య సంబంధము.

**ప్రయోజనమ్– నిత్యప్రాప్తస్యాపరిచ్ఛిన్నస్య బ్రహ్మణః ప్రాప్తిః, పరిహృతస్య నిత్యనివృత్తస్య సంసారస్య పరిహారః।**

**ఏతదనుబన్ధచతుష్టయంపణ్డితాః శాస్త్రారమ్భఫలం ప్రాహుః। అనేన జ్ఞానేన గ్రన్థారమ్భప్రవృత్తిర్భవతీతి।**

బ్రహ్మను పొందడం మరియు సంసారనివృత్తి అనేవి ప్రయోజనం. బ్రహ్మను పొందడం అనగా ఎల్లప్పుడూ లభ్యముగా ఉంటూ పరిమితత్వము లేనిదే బ్రహ్మ అని తెలుసుకోవడం, సంసారనివృత్తి అనగా బ్రహ్మయందు సంసారము ఎప్పుడూ లేదు, ఉండడానికి అవకాశమే లేదు అని తెలుసుకోవడము.

శాస్త్రమును ప్రారంభించడమే అనుబంధ చతుష్టయము యొక్క ఫలము అని పండితులు పేర్కొన్నారు. అనుబంధ చతుష్టయ జ్ఞానము ద్వారా గ్రంథ అధ్యయనము యందు ప్రవృత్తి ఏర్పడుతుంది.

అధునాధికారీ వర్ణ్యతే చతుర్భిరితి - ఇప్పుడు అధికారిని వర్ణిస్తున్నారు.

**చతుర్భిః సాధనైః సమ్యక్సమ్పన్నో యుక్తి దక్షిణః।**
**మేధావీ పురుషో విద్వానధికార్యత్ర సమ్మతః ॥8॥**

ఉన్నతమైన సాధన చతుష్టయ సంపత్తిని కలిగిన వారు, యుక్తి తెలిసినవారు అనగా విచారణ చేయడానికి సామర్థ్యం ఉన్నవారు, మేధావులు మరియు విద్వాంసులు శాస్త్ర అధ్యయనం చేయడానికి అధికారులు.

**వివేకాదిచతుర్భిరుక్తసాధనైః సమ్యక్సమ్పన్నః, "ఆద్యం నిత్యానిత్యవస్తువివేకః" ఇత్యాదిభిశ్లోకైః ।**

నిత్య వస్తువు ఏది అనిత్య వస్తువు ఏది అనే వివేకము మొదటిది" (స.వే.సి.సా.స: 15) మొదలైన శ్లోకాల ద్వారా తెలియజేసిన వివేకము, వైరాగ్యము, షట్సంపత్తి, ముముక్షుత్వములను ఉత్తమ స్థాయిలో పొందినవారు సమ్యక్సంపన్నులు.

**యుక్తిదక్షిణః పదవాక్యప్రమాణజ్ఞోఽధీతతర్కమీమాంసావ్యాకరణ ఇత్యర్థః।**

యుక్తి దక్షిణః అనగా పదవాక్య ప్రమాణముతు తెలిసినవారు, అనగా న్యాయ, వ్యాకరణ, పూర్వమీమాంస శాస్త్రాలు అధ్యయనం చేసినవారు.

**మేధావీ గ్రన్థార్థధారణశక్తిర్యస్యాస్తి స విద్వాన్సూక్ష్మబుద్ధిః సగుణబ్రహ్మ నిష్ఠశ్చ।**
**సో-ధికార్యత్రాస్మిన్ వేదాన్తశాస్త్రే సమ్మతః కథ్యత ఇది।**

మేధావి అనగా గ్రంథము యొక్క అర్థమును గ్రహించి దానిని గుర్తుంచుకునేవారు, విద్వాంసులు అనగా సూక్ష్మబుద్ధి (సూక్ష్మబుద్ధి అనగా సూక్ష్మమైన విషయాలను సులభముగా అర్థం చేసుకునే సామర్థ్యం ఉండడం) మరియు సగుణ బ్రహ్మ నిష్ఠ (దేవతా సాక్షాత్కారము) కలిగినవారు, వీరు వేదాంత శాస్త్రమును అధ్యయనము చేయుటకు అధికారులు.

మీ శరీరాన్ని గాని, బుద్ధిని గాని, ఆధ్యాత్మికతను గానీ నిర్వీర్యం చేసే దేన్నయినా విషంలా తిరస్కరించండి.

స్వీకరించిన ఆదర్శాన్ని ఆచరించే ప్రయత్నంలో వేయిసార్లు విఫలమైనా, మరొకసారి ప్రయత్నించండి. **-స్వామి వివేకానంద**



# దక్షిణామూర్తి స్తోత్రం

(గత సంచిక తరువాయి)

## మానసోల్లాసం

**రచన: దక్షిణామూర్తి స్తోత్రం - భగవత్పాదులు శ్రీ ఆది శంకరాచార్యులు**
**మానసోల్లాసము-శ్రీ సురేశ్వరాచార్యులు, టీకా - శ్రీ రామతీర్థగారు,**
**ఆంగ్ల మూలం - పూజ్య స్వామి బోధాత్మానంద గారు.**

**కిం తేషు తేషు వార్థేషు కిం వా సర్వాత్మనీశ్వరే ।**
**ఈశ్వరత్వం చ జీవత్వం సర్వాత్మత్వం చ కీదృశం ॥5॥**

కిం తేషు తేషు వార్థేషు= ప్రతి వస్తువులో ఉన్నాయా? కిం వా సర్వాత్మని ఈశ్వరే= సర్వాత్మ ఈశ్వరుడిలో ఉన్నాయా? ఈశ్వరత్వం కీదృశం= ఈశ్వరత్వం యొక్క స్వరూపం ఏమిటి?, జీవత్వం కీదృశం= జీవత్వం యొక్క స్వరూపం ఏమిటి?, చ మరియు, సర్వాత్మత్వం కీదృశం-సర్వాత్మత్వం యొక్క స్వరూపం ఏమిటి?

ఈ అస్తిత్వము, ప్రకాశత్వము ప్రతి వస్తువులో ఉన్నాయా? లేదా సర్వాత్మ ఈశ్వరుడిలో ఉన్నాయా?

ఈశ్వరత్వముయొక్క స్వరూపము ఏమిటి? జీవత్వము యొక్క స్వరూపము ఏమిటి?

సర్వాత్మత్వము యొక్క స్వరూపము ఏమిటి? ఈ అస్తిత్వము, ప్రకాశత్వము ప్రతి వస్తువులో ఉన్నాయా?

న్యాయదర్శనం ప్రకారం ఏడు పదార్థాలున్నాయి. 1.ద్రవ్యము 2. గుణము 3.క్రియ 4.సామాన్యము 5.విశేషము, 6.సమవాయము 7.అభావము. వీరు సత్తును (ఉన్నది/అస్తి) జాతిగా పరిగణించారు. సత్తాజాతి అనేది అన్ని ద్రవ్యములలోనూ ఉన్నది అనగా సత్తు అనేది ద్రవ్యమునకు సంబంధించినది. ఉదా: ఘటత్వము అనేది జాతి, ఘటత్వజాతి ఘటమునకు సంబంధించినది. ద్రవ్యములో సత్తు ఉంది అలాగే ఇతర గుణములు కూడా ఉన్నాయి. అస్తిత్వము ప్రకాశత్వము ఎక్కడైతే అనుభవిస్తున్నామో అక్కడే ఉన్నాయా? లేదా ప్రతి వస్తువు కంటే వేరుగా ఉన్నాయా అనేది సంశయం? ఉదా: వస్తువు యొక్క పరిమాణం, బరువు ఆ వస్తువుకి సంబంధించినవి. అనగా పరిమాణమమనేది ప్రతి వస్తువుకి సంబంధించినది.

తర్కశాస్త్రం ప్రకారం పరిమాణమును ఈ విధంగా విభజించారు.

పరమ-అణు, పరమ-హ్రస్వం, మధ్యమ-అణు, మధ్యమ-హ్రస్వం, మధ్యమ-మహాత్, మధ్యమ - దీర్ఘః, పరమ-మహాత్, పరమ-దీర్ఘః.

పరమ-అణు అనగా పరమాణువు, పరమ-మహాత్ అనగా ఆకాశము. మిగతావి ద్వ్యనుక, త్ర్యనుక, విభు. ఈ రకంగా భిన్న పరిమాణాలు ఒక్కొక్క వస్తువులో ఉన్నాయని అర్థం చేసుకున్నపుడు, ప్రతి పదార్థము యొక్క ఉత్పత్తితో పాటు దాని

యొక్క అస్తిత్వమును కూడా ఉత్పత్తి చేయవలసి ఉంటుంది. అలాగే ప్రతి వస్తువు నశించిపోయినప్పుడు అస్తిత్వము ప్రకాశత్వము కూడా నశించిపోవాలి. ఈ రకంగా అస్తిత్వము ప్రకాశత్వము అనేవి వస్తువులో ఉన్నట్లయితే ఆ అస్తిత్వమునకు ప్రకాశత్వమునకు ఉత్పత్తి అనేవి ఏర్పడుతాయి. అస్తిత్వము అనేది జాతి అనుకొనిన, ఉదా: ఘటత్వ జాతిని తీసుకొనిన ఘటత్వజాతి అనేది ప్రతిఘటమునకు సంబంధించినదా? లేదా ఘటము ఉత్పత్తి అయినప్పుడు ఘటత్వ జాతి ఉత్పత్తి అవుతుందా? ఘటములన్నింటినీ తొలగించినప్పుడు ఘటత్వము ఎక్కడకు వెళ్తుంది? ఘటత్వము ఉంది కానీ అది వ్యక్తము కాలేదు. ఈ రకముగా అస్తిత్వమును కూడా జాతి అనవచ్చునా?

సత్తాను జాతిగా తీసుకున్నట్లయితే న్యాయ శాస్త్రము ప్రకారము ప్రతి ద్రవ్యములో సత్తా అనేది ఉంది. అన్ని ఘటములలో ఘటత్వము ఉన్నట్లుగా, అన్ని గోవులలో గోత్వము ఉన్నట్లుగా, అన్ని ద్రవ్యములలో సత్తా జాతి ఉంది. వేదాంతము ప్రకారం సత్తా ఏ వస్తువునకు సంబంధించినది కాదు. సత్తాలో ద్రవ్యం ఉన్నది. ద్రవ్యములో సత్తా లేదు. సర్వ బ్రహ్మాండము అంతా సత్తులోనే ఉంది. మనము తత్త్వచింతకులము అయితే మనము వస్తువును చూసిన ప్రతిసారి వస్తువులో సత్తా లేదు, సత్తాలోనే వస్తువు ఉంది అనే ఆలోచన కలగాలి. వస్తువు యొక్క నాశనము జరిగినా సత్తాకు నాశనము లేదు. వస్తువు యొక్క ఉత్పత్తి జరిగినప్పుడు సత్తా ఉత్పత్తి జరగడం లేదు. ప్రతి వస్తువు యొక్క ఉత్పత్తి జరుగుతున్నప్పుడు అస్తిత్వము ప్రకాశత్వములో ఎటువంటి భేదము లేదు. ఘటం ఉన్నది, పుస్తకం ఉన్నది, పుష్పం ఉన్నది, పురుషుడున్నాడు. స్త్రీ ఉన్నది వీటన్నింటిలో "ఉన్నది" అనేది అన్ని వస్తువులలోనూ వ్యాపించి ఉన్నది మరియు ఇది వేరొకదానికి సంబంధించినది. ఇది దేనికి సంబంధించినదో దానియందు అస్తిత్వము ప్రకాశత్వము ఉండాలి. ఎందుకనగా అస్తిత్వము, ప్రకాశత్వము రెండూ కలిసే అనుభవంలోకి వస్తున్నాయి. ప్రతీ వస్తువులో విశేషణము అనేది ఉంది. ఉదా: నీలిరంగు వస్త్రము, తెలుపురంగు వస్త్రము, నీలి ఘటము, నీలి పుష్పము. నీలము, తెలుపు అనేవి విశేషణములు. ప్రతీ విశేషణానికి ఒక విశేష్యము ఉంది. ఈ విశేషణము విశేష్యమును తెలియజేస్తుంది మరియు ప్రతి విశేష్యము ప్రత్యేక విశేషణాన్ని కలిగి ఉండి వేరే వస్తువుల నుండి వేరు చేస్తుంది. ఉదా: గోత్వ జాతి అన్నింటిలోనూ ఉంది. కానీ నీలి గోవు, శ్వేత గోవు, రక్త గోవు... ఇలా విశేషణము ఒక ఆవు నుండి మరొక ఆవును వేరు చేస్తుంది. ఇది విశేషణము యొక్క ప్రాముఖ్యత.

సత్తాకు విశేషణము అనేది లేదు. అందువలన సత్తా అనేది వేరుగా లేదు, సత్తా అనేది అంతటా ఒకటే. "నాసాతో విద్యతే భావో నా భావో విద్యతే సతః'' (గీత: 2.16)



యద్విషయా బుద్ధిః న వ్యభిచరతి తత్ సత్-భాష్యము. ఏది విషయముగా గల బుద్ధి తొలగిపోదో అది సత్. అటువంటప్పుడు భేదము ఎలా ఏర్పడుతుంది అనినచో భేదమనేది విశేషణము ద్వారా ఏర్పడటంలేదు. ఉపాధి ద్వారా ఏర్పడుతుంది. ఉపాధి అనేది వస్తువునకు సంబంధించినది కావు. అస్తిత్వము, ప్రకాశత్వము సర్వాత్మ ఈశ్వరుడిలో ఉన్నాయా? అస్తిత్వము, ప్రకాశత్వము సర్వాత్మ ఈశ్వరుడిలో ఉన్నాయని ఎలా చెప్పగలరు? శృతి-"ఈశావాస్యమిదమ్ సర్వం" "తస్య లోకః స ఉ లోక ఏవ" ఈశ్వరుడు ఇదంతా వ్యాపించి ఉన్నాడని, అతడే లోకము అయి ఉన్నాడని ఉపనిషత్తుల సాధారణ అధ్యయనం ద్వారా తెలుసుకున్నాను. (ఈ సాధకుడికి శాస్త్రము యందు శ్రద్ధ అని అర్థమవుతుంది). సాధారణ ఉపనిషద్ శ్రవణం ద్వారా (సంశయాంతరం=అన్యః సంశయః) మరొక సందేహం కలిగినది.

ఈశ్వరత్వము యొక్క స్వరూపము ఏమిటి?

మహారాజు లాగా లేదా కుండలు తయారుచేసే వాడిలాగా ఈశ్వరుడు తటస్థ జగత్కారణమా (ఆరంభవాదః)? తటస్థము అనగా నిమిత్తము, రాజు యొక్క సమక్షములో అనేక వ్యవహారాలు జరుగుతాయి. అలాగే కుండలు తయారు చేసేవాడు వాస్తవానికి కుండ అవడంలేదు. కుండను తయారుచేస్తున్నాడు. కుండకంటే వేరుగా ఉంటున్నాడు దీనినే తటస్థ ఈశ్వరత్వం లేదా నిమిత్త కారణము అంటారు. లేదా అధ్యస్తము అయిన పాముకు అస్తిత్వమును ఇచ్చే అధిష్ఠాన తాడువలె వివర్తకారణమా? లేదా పాలు పెరుగుగా మారినట్లుగా ఈశ్వరుడు జగత్తుగా మారుతున్నాడు (పరిణామ వాదము)? లేదా అన్ని వస్తువుల సముదాయము (ఇటుకలు, సిమెంటు, ఇనుము..) ఒక భవనము లాగ కనిపిస్తున్నట్లుగా ఈ జగత్ అణు, పరమాణువు, పృథివీ, జలము, అగ్ని, వాయువుల యొక్క సముదాయమా (సంఘాత వాదము)?

**ఆరంభవాదః కణభక్షపక్షః సంఘాతవాదస్తు భదంత (బౌద్ధ) పక్షః ।**
**సాంఖ్యాది పక్షః పరిణామ వాదః వేదాంతపక్షస్తు వివర్త వాదః॥**

జీవత్వము యొక్క స్వరూపము ఏమిటి? జీవత్వము ఆత్మ యొక్క స్వభావమా? లేదా అంతఃకరణ, అవిద్యా ఉపాధి ద్వారా ప్రత్యగాత్మ జీవాత్మగా వ్యక్తమవుతుందా? సర్వాత్మత్వము యొక్క స్వరూపము ఏమిటి? గౌనమా? ముఖ్యమా? గౌనము అనగా ఈశ్వరుడు వాస్తవానికి సరాత్ముడు కాదు స్తుతి మాత్రమే. ముఖ్యము అనగా ఈశ్వరుడు వాస్తవముగా సర్వాత్ముడు.

ఒకవేళ అస్తిత్వము ప్రకాశత్త్వము విషయానికి సంబంధించినది కాకపోతే అవి దేనికి సంబంధించినవి? విషయానికి సంబంధించినవి కాకపోతే ఈశ్వరుడికి సంబంధించినవే అయి ఉండాలి.

**(సశేషం)**

# శ్రీ యమధర్మరాజు ప్రోక్త శివకేశవ స్తుతి

మల్లాది శ్రీహరిశాస్త్రి

1. ఓం గోవిందాయ నమః
2. ఓం మాధవాయ నమః
3. ఓం ముకుందాయ నమః
4. ఓం హరయే నమః
5. ఓం మురారయే నమః
6. ఓం శంభవే నమః
7. ఓం శివేశాయ నమః
8. ఓం శశిశేఖరాయ నమః
9. ఓం శూల పాణయే నమః
10. ఓం దామోదరాయ నమః
11. ఓం అచ్యుతాయ నమః
12. ఓం జనార్ధనాయ నమః
13. ఓం వాసుదేవాయ నమః
14. ఓం గంగాధరాయ నమః
15. ఓం అంధక రిపవే నమః
16. ఓం హరాయ నమః
17. ఓం నీల కంఠాయ నమః
18. ఓం వైకుంఠాయ నమః
19. ఓం కైటభరిపవే నమః
20. ఓం కమఠాయ నమః
21. ఓం అబ్జ పాణయే నమః
22. ఓం భూతే శాయ నమః
23. ఓం ఖండ పరశవే నమః
24. ఓం మృడాయ నమః
25. ఓం చండికేశాయ నమః
26. ఓం విష్ణవే నమః
27. ఓం నరసింహాయ నమః
28. ఓం మధు సూదనాయ నమః
29. ఓం చక్ర పాణినే నమః
30. ఓం గౌరీపతయే నమః
31. ఓం గిరీశాయ నమః
32. ఓం శంకరాయ నమః
33. ఓం చంద్ర చూడాయ నమః
34. ఓం నారాయణాయ నమః
35. ఓం అసుర నిబర్హణాయ నమః
36. ఓం శార్ఙ్గ పాణయే నమః
37. ఓం మృత్యుంజయాయ నమః
38. ఓం ఉగ్రాయ నమః
39. ఓం విషమేక్షణాయ నమః
40. ఓం కామశత్రవే నమః
41. ఓం శ్రీకాంతాయ నమః
42. ఓం పీతవసనాయ నమః
43. ఓం అంబుదనీలాయ నమః
44. ఓం శౌరయే నమః
45. ఓం ఈశానాయ నమః
46. ఓం కృత్తి వసనాయ నమః
47. ఓం త్రి దశైక నాథాయ నమః
48. ఓం లక్ష్మీపతయే నమః
49. ఓం మధురిపవే నమః
50. ఓం పురుషోత్తమాయ నమః
51. ఓం అద్యాయ నమః
52. ఓం శ్రీ కంఠాయ నమః
53. ఓం దిగ్వసనాయ నమః
54. ఓం శాంతాయ నమః
55. ఓం పినాకపాణయే నమః
56. ఓం ఆనంద కందాయ నమః
57. ఓం ధరణీ ధరాయ నమః
58. ఓం పద్మనాభాయ నమః
59. ఓం సర్వేశ్వరాయ నమః
60. ఓం త్రిపుర సూదనాయ నమః



61. ఓం దేవదేవాయ నమః
62. ఓం బ్రహ్యణ్యాయ నమః
63. ఓం దేవాయ నమః
64. ఓం గరుడధ్వజాయ నమః
65. ఓం శంఖపాణయే నమః
66. ఓం త్ర్యక్ష్యాయ నమః
67. ఓం ఉరగా భరణాయ నమః
68. ఓం బాలమృగాంకమౌళయే నమః
69. ఓం శ్రీరామాయ నమః
70. ఓం రాఘవాయ నమః
71. ఓం రమేశ్వరాయ నమః
72. ఓం రావణారయే నమః
73. ఓం భూతేశాయ నమః
74. ఓం మన్మథరిపవే నమః
75. ఓం ప్రమథాధినాథాయ నమః
76. ఓం చాణూరమర్దనాయ నమః
77. ఓం హృషీక పతయే నమః
78. ఓం మురారయే నమః
79. ఓం శూలినే నమః
80. ఓం గిరీశాయ నమః
81. ఓం రజనీశకళావతంసాయ నమః
82. ఓం కంస ప్రణాశనాయ నమః
83. ఓం సనాతనాయ నమః
84. ఓం కేశినాశాయ నమః
85. ఓం భర్గాయ నమః
86. ఓం త్రినేత్రాయ నమః
87. ఓం భవాయ నమః
88. ఓం భూతపతయే నమః
89. ఓం పురారయే నమః
90. ఓం గోపీపతయే నమః
91. ఓం యదుపతయే నమః
92. ఓం వసుదేవసూనవే నమః
93. ఓం కర్పూర గౌరాయ నమః
94. ఓం వృషభ ధ్వజాయ నమః
95. ఓం ఫాల నేత్రాయ నమః
96. ఓం గోవర్ధ నోద్ధరణాయ నమః
97. ఓం ధర్మ ధురీణాయ నమః
98. ఓం గోపాయ నమః
99. ఓం స్థాణవే నమః
100. ఓం త్రిలోచనాయ నమః
101. ఓం పినాక ధరాయ నమః
102. ఓం స్మధారయే నమః
103. ఓం కృష్ణాయ నమః
104. ఓం అనిరుద్ధాయ నమః
105. ఓం కమలాకరాయ నమః
106. ఓం కల్మషారయే నమః
107. ఓం విశ్వేశ్వరాయ నమః
108. ఓం త్రిపదగార్ద్ర జలాకలాపాయ నమః

## ఫలశ్రుతి

ఈ శివకేశవుల అష్టోత్తరనామావళితో కూడిన “శివకేశవస్తుతి” నిత్యము పఠించువారిని యమధర్మరాజు, యమభటులు సమీపింపరు, దర్శింపరు. యమధర్మ రాజ ప్రోక్తమై సకల పాపహరమగు ఈ స్తోత్రము సతతము జపించువారికి పునర్జన్మ యుండదు.

(కా.ఖం-అ.8)

## కార్యక్రమములు-మాతృఆశ్రమం

**ది.20-10-2025 ఆదివారము :**నరక చతుర్దశి, దీపావళి సందర్భముగా ఉదయం కృష్ణపూజ, స్వామి బాబానందగారిచే సాయంత్రం లక్ష్మీపూజ, స్వామిని శారదానందగారిచే నిర్వహించబడును.

**ది.25-10-2025 సోమవారము :**నాగులచవితి సందర్భముగా స్వామిని శారదానందగారిచే పూజలు నిర్వహించబడును.

**ది.27-10-2025 ఆదివారము :** దామోదర ఆరాధన నిర్వహించబడును.

పూజ్యశ్రీ ఓంకార స్వామి మరియు శ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వార్ల ఆశీస్సులతో విశాఖపట్నం శాంతిఆశ్రమ శాఖయందు శ్రీ సేవానంద మాతాజీ మరియు శ్రీమతి దుర్గ గారి ఆధ్వర్యములో శరన్నవరాత్రులు దిగ్విజయముగా నిర్వహించబడినవి.

శాంతిఆశ్రమము కాకినాడ శాఖ యందు పూజ్యశ్రీ ఓంకార స్వామి వారు మరియు జ్ఞానేశ్వరి మాతాజీ గారి ఆశీస్సులతో భాగవత సప్తాహము మరియు శరన్నవరాత్రులు నిర్వహించిరి.

## దైవ సాయుజ్యము

ఆశ్రమ శ్రేయోభిలాషులు, భక్తులు శ్రీ పోతుకూచి భాస్కరరావు గిరి ధర్మపత్ని శ్రీమతి వెంకట సుబ్బలక్ష్మిగారు ది. **03-09-2025**న బెంగుళూరులో వారి స్వగృహము నందు దైవసాయుజ్యం పొందినారు. వీరు ఆశ్రమానికి ఎంతగానో సహాయ సహకారములు అందించారు. వీరి కుటుంబమునకు భగవంతుడు శాంతి చేకూర్చాలని మా ప్రార్థన.

ఆశ్రమ వాసులు శ్రీ ఆర్.వెంకటేశ్వరమూర్తి గారు ది. **13-08-2025**న శహపురం వారి స్వగృహములో దైవ సాయుజ్యం పొందినారు. వీరు ఆశ్రమ పాఠశాలలో హిందీ పండిట్‌గా సేవలందించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము.

| | |
|---|---|
| **1. మాతృ ఆశ్రమం**<br>శ్రీ శాంతి ఆశ్రమము<br>తోటపల్లి కొండలు,పిన్ : 533 446<br>వయా శంఖవరం, కాకినాడ జిల్లా<br>సెల్ :7382009962<br>రిసెప్షన్ : 7815890094<br>e-mail : srisanthiashram@gmail.com | **4. కోటగిరి శాఖ**<br>పీస్ సెంటర్, డార్‌మోనా రోడ్,<br>కోటగిరి-643217, నీలగిరిజిల్లా,<br>తమిళనాడు,<br>ఫోన్ : 04266- 271945<br>e-mail: vsvmsktg@yahoo.com<br>vsvmsktg@gmail.com |
| **2. విశాఖ : శాంతి ఆశ్రమము**<br>లాసన్స్‌బే, పెదవాల్తేరు-530 017<br>విశాఖపట్నం<br>ఫోన్ : 0891 - 2538689<br>e-mail : srisanthiashramvsp@gmail.com | **5. కాకినాడ శాఖ**<br>శాంతి ఆశ్రమము,అశోక్ నగర్<br>కాకినాడ - 533 004<br>కాకినాడ జిల్లా |
| **3. విశ్వశాంతి క్షేత్రం**<br>కైలాసగిరి<br>విశాఖపట్నం | **6. పిఠాపురం శాఖ**<br>స్టువర్టు పేట,పిఠాపురం-533 450<br>కాకినాడ జిల్లా |

Website : www.srisantiashram.org



## విరాళములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీమతి పోలిశెట్టి వరలక్ష్మి గారు (భోగాపురం) వీరి కుమారుడు శివరాం గారి పుట్టినరోజు సందర్భముగా అన్నదానం నిమిత్తం | 10,000/- |
| 2. | శ్రీ పైడా కృష్ణప్రసాద్ గారు (విశాఖపట్నం) | 20,000/- |
| 3. | చి॥ని. ఏంద్రాడ అపర్ణ గారు D/o పి.సత్యనారాయణగారు (చింతలూరు) వినాయకచవితి పూజ సందర్భముగా | 5,000/- |
| 4. | శ్రీ ఎమ్. కిరణ్ గారు (విశాఖపట్నం) | 10,000/- |
| 5. | శ్రీ ద్వారంపూడి నాగిరెడ్డిగారు (విశాఖపట్నం) | 10,000/- |
| 6. | శ్రీ ఎమ్.ఆర్. మోహనరావు గారు (కాకినాడ) | 8,000/- |
| 7. | శ్రీమతి వై. ఉదయలక్ష్మి గారు (యానాం) వీరి భర్త శ్రీ యర్రా లక్ష్మణరావుగారి జ్ఞాపకార్థం | 5,005/- |
| 8. | శ్రీ జె.ఎ. శాస్త్రి గారు (సికింద్రాబాదు) అన్నదానం నిమిత్తం | 10,000/- |
| 9. | స్వామిని శీలానంద మాతాజీగారు (చిన్మయారణ్యం) | 5,000/- |
| 10. | అపర్ణ సహగల్ గారు (హైదరాబాదు)అన్నదానం నిమిత్తం | 30,000/- |
| 11. | శ్రీ ఎస్.భీమేశ్వరరావు గారు (శాంతిఆశ్రమం)విద్యాఖర్చుల నిమిత్తం | 35,000/- |
| 12. | డా॥ కృష్ణారాం భరతుల (న్యూఢిల్లీ) శ్రీమతి భరతుల సావిత్రి గారి జ్ఞాపకార్థం | 15,000/- |
| 13. | శ్రీ రెడ్నం పద్మరాజుగారు, శ్రీమతి చక్కా శ్రీలక్ష్మిగారు వీరి తండ్రి శ్రీ ఆర్.వెంకటేశ్వరమూర్తి గారి జ్ఞాపకార్థం అన్నదానం | 10,000/- |
| 14. | శ్రీ కందుకూరి వెంకట సీతారామయ్య గారు అన్నదానం నిమత్తం | 5,000/- |
| 15. | శ్రీ పిచుక వీర్రాజు గారు (విశాఖపట్నం) | 10,000/- |
| 16. | శ్రీమతి అపర్ణ శహగల్ గారు (హైదరాబాదు) | 6,000/- |
| 17. | శ్రీ కొత్తపల్లి నారాయణ ప్రసాద్‌గారు (హైదరాబాదు) | 3,000/- |
| 18. | శ్రీ ఎల్.వి. శ్రీకిరణ్ గారు (విశాఖపట్నం) యోగాచార్య శ్రీ రాపర్తి రామారావు గారి 103వ పుట్టినరోజు సందర్భముగా అన్నదానం | 10,000/- |
| 19. | శ్రీ చల్లారాం మురాల గారు (గోవా) శ్రీ మురాల సూర్యనారాయణ గారి జ్ఞాపకార్థం | 5,000/- |
| 20. | శ్రీ సి.హెచ్.రామకృష్ణగారు, శ్రీమతి పద్మావతి గారు (విశాఖపట్నం) గోగ్రాసం నిమిత్తం | 50,000/- |
| 21. | శ్రీమతి బి.ఫణికుమారి గారు (హైదరాబాదు) వీరి కుమారుడు బి.హరిహరప్రసాద్‌గారి జ్ఞాపకార్థం అన్నదానం | 3,011/- |

22. కుమారి ఎమ్.వి. ఉషారాణి గారు (హైదరాబాదు)
డా॥ మల్లా కృష్ణకుమారి గారి జ్ఞాపకార్థం అన్నదానం 3,000/-
23. శ్రీ కె.వి.రాఘవరెడ్డి గారు (కాకినాడ) వీరి తండ్రి శ్రీ కె.సత్తిరెడ్డి,
శ్రీమతి సత్యవతి గార్ల జ్ఞాపకార్థం గోశాలలో గరుకు స్థంభం నిమిత్తం 10,116/-
24. శ్రీమతి & శ్రీ కర్రి వెంకటరెడ్డి, రుక్మిణి దంపతులు
శ్రీ గొలుగూరి కృష్ణారెడ్డి, శ్రీమతి విష్ణుకాంతం దంపతులు
జ్ఞాపకార్థం మరియు శ్రీ కర్రి గంగారాజు, మాణిక్యం దంపతుల
జ్ఞాపకార్థం గోశాలలో గరుకు స్థంబాలు నిమిత్తం 3,011/-
25. శ్రీమతి పప్పల అనసూయాదేవి గారు (లేటు) W/o ప్రభాకరరావుగారు
(విశాఖపట్నం) శ్రీ ఆర్.మాధవరావుగారు, శ్రీ.టి.రాజారావుగారు
శ్రీ డి.వి.ఆర్.ఆంజనేయగారు పేరున అన్నదానం 15,000/-
26. శ్రీమతి పప్పల అనసూయా దేవి గారు (విశాఖపట్నం) గోగ్రాసం నిమిత్తం
5,000/-
27. శ్రీ జి.సాయిరాంకృష్ణ గారు (హైదరాబాదు) గరుకు స్థలం నిమిత్తం 10,000/-
28. శ్రీమతి ఎ.సుబ్బలక్ష్మి గారు (హైదరాబాదు) వీరి తండ్రి
ఎ.రాధాకృష్ణమూర్తి గారి జ్ఞాపకార్థం అన్నదానం నిమిత్తం 5,000/-

## శాశ్వత అన్నదానం

1. శ్రీ నూకల వెంకట సత్యనారాయణమూర్తి గారు (యానాం)
వీరి పుట్టినరోజు సందర్భముగా 10,000/-
2. శ్రీ సికినం శ్రీనివాసరావుగారు (బెంగుళూరు) శ్రీమతి & శ్రీ సికినం
తరుణ్, సంచితగార్లు పెండ్లి రోజు సందర్భముగా 10,000/-
3. శ్రీ ముప్పిన వీరబద్రరావు గారు (వెంకట కృష్ణరాయ పురం)
వీరి తల్లిదండ్రులు శ్రీ ఎమ్.అబ్బాయి, శ్రీమతి సూర్యాకాంతం
గార్ల జ్ఞాపకార్థం 10,000/-
4. శ్రీమతి కుంటల గంగాదేవి గారు (హైదరాబాదు) వీరి మావగారు
శ్రీ గంగారావు గారి జ్ఞాపకార్థం వీరి తండ్రిగారు
శ్రీ దాసరి లచ్చన్న గారి జ్ఞాపకార్థం వీరి భర్త గారు
శ్రీ కుంటల వెంకట ప్రభాకరరావు గారి జ్ఞాపకార్థం 30,000/-
5. శ్రీమతి మండల నాగలక్ష్మి గారు D/o సబ్బి రాముగారు
(శాంతి ఆశ్రమం) వీరి కుమార్తె ఎమ్.కనకలక్ష్మిగారి జ్ఞాపకార్థం 10,000/-



## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ. కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435 కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా మొబైల్ నంబరు 7382009962 మరియు రిసెప్షన్ నెంబరు 7815890094కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 5వ తేదీన పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం. 11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

## విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ నివాస ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆ దేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు mattavvs07@gmail.com తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు : State Bank of India, 11 Sansad Marg, New Delhi -110001
A/c Name : The Mission of peace - FCRA A/c No : 40127798428
Swift Code : SBININBB104

# శ్రీ శాంతి ఆశ్రమ ప్రచురణలు

| | |
|---|---|
| 1. శాంతి ప్రదాత శ్రీ స్వామి ఓంకార్ ఆత్మకథ | 100/- |
| 2. ఓంకార సద్బోధామృతము | 70/- |
| 3. సోహం | 10/- |
| 4. ఓం జపం | 10/- |
| 5. మౌనపు ఘడియలు | 30/- |
| 6. ప్రేమయే దైవము | 10/- |
| 7. భగత్సాక్షాత్కారము ఇప్పుడు ఇక్కడే | 10/- |
| 8. శాంతి దళములు | 10/- |
| 9. ఆధ్యాత్మిక మెరుపులు | 10/- |
| 10. సత్సంగ సందేశములు | 30/- |
| 11. ఓంకార సూక్తులు | 10/- |
| 12. ఓంకార స్తోత్ర కదంబం | 10/- |
| 13. శాంతి సూక్తులు | 10/- |
| 14. శాంతి ప్రార్థన | 20/- |
| 15. శ్రీ శాంతి స్తోత్రమాల | 30/- |
| 16. స్వామి ఓంకార్ ఆత్మదర్శిని | 20/- |
| 17. సందేశ తరంగిణి | 40/- |
| 18. నా చెల్లి పునర్జన్మ | 10/- |
| 19. నేను ఆంగ్లభాష ఎలా నేర్చుకొన్నాను. | 20/- |
| 20. శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామి స్తోత్రము | 20/- |
| 21. శాంతి దూత స్వామి ఓంకార్ | 30/- |
| 22. స్వామి ఓంకార్ జీవిత విశేషాలు | 10/- |
| 23. శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర (1917-2020) | 100/- |
| 24. ధ్యానము | 30/- |
| 25. పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్య సందేశములు దేశ విదేశీయ పర్యటనలు | 50/- |
| 26. ప్రార్థనలు - ధ్యానములు | 20/- |
| 27. విశ్వ ప్రార్థన | 20/- |
| 28. శ్రీ శాంతి ఆశ్రమం శతాబ్ది సంచిక | 120/- |
| 29. నిత్య సందేశములు | 20/- |
| 30. ఆంతర్య భావనలు | 20/- |
| 31. శ్రీ ఓంకార బోధామృతం | 20/- |
| 32. నాల్గు దశలలో ఉపదేశము | 10/- |
| 33. శాంతి ప్రార్థన - స్వామి ఓంకార్ | 20/- |

This Periodical is Registered with Registar of Newspapers, New Delhi Vide R.No. 3447/57,
Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2024-2026

# SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

| | | |
|---|---|---|
| 1. Auto Biography of swami Omkar (2 Volumes) | Rs. | 150/- |
| 2. Life and Teachings of Swami Omkar | Rs. | 10/- |
| 3. Soham | Rs. | 10/- |
| 4. Cosmic Fast | Rs. | 20/- |
| 5. Meditation | Rs. | 10/- |
| 6. Om Japa | Rs. | 10/- |
| 7. Control of Mind | Rs. | 30/- |
| 8. Cosmic Flashes | Rs. | 10/- |
| 9. In the Hours of Silence | Rs. | 10/- |
| 10. The Soul of Omkar | Rs. | 10/- |
| 11. How I learned English | Rs. | 10/- |
| 12. Reincarnation of my Little Sister | Rs. | 10/- |
| 13. God Realization Now and Here | Rs. | 10/- |
| 14. Mystic Prayers and Poems | Rs. | 20/- |
| 15. The Divine Voice of Omkar | Rs. | 40/- |
| 16. Auto Biography of Omkar (Revised Edition) | Rs. | 100/- |
| 17. Petals of Peace | Rs. | 20/- |
| 18. The Story of my life and Work | Rs. | 10/- |
| 19. Priceless legacy of Swami Omkar | Rs. | 10/- |
| 20. The Four Initiations | Rs. | 10/- |
| 21. Musings | Rs. | 20/- |
| 22. Peace Prayer | Rs. | 20/- |

**THE MISSION OF PEACE**

**శ్రీ శాంతి ఆశ్రమము**

పోస్టు: శాంతి ఆశ్రమము
(వయా) శంఖవరం - 533 446
కాకినాడ జిల్లా, (ఆం.ప్ర.)
ఫోన్ : 7382009962
email: srisanthiashram@gmail.com
www: www.srisantiashram.org

Book Post

______________________

______________________

______________________

Published by MVV Satyanarayana on behalf of The Mission of Peace - Sri Santi Ashram and printed at Mohan Graphics, Kakinada - 533 001. Ph:0884-2361419 and Published at Thotapalli Hills-533 446, Ph: 73820 09962 Editor : Swamini Vinamrananda